స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. కెమిస్టు
గోపాలపురం తూ గో జిల్లా
కుష్ఠు బొల్లి మేహబాధ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్సా
ఆయుర్వేద వైద్యమునకు నిలయము
→ కేటలాగు సరుకు ఉచితము.
విజయవాడ గా రి నగరం బ్రాంచి ఆఫీసు ఎదుట

బ్రాంచీలు : వెలూరు కాపు వీధి సికింద్రాబాద్ 2560 కింగ్సువే వాల్తేరు ఆర్ ఎస్ బోసు రాజమండ్రి మెయిన్‌రోడ్ ఇరంపురం నీటి హైస్కూలు వీధి

Regd No M 1118

సంపుటం 48 సంచిక 111

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO

శుక్రవారం 21-7-1961 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కె.హార్గాం
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబొప్పిధలనునివారించును

బిజెర్టా స్థావరం పైటునీషియన్లముట్టడి: ఫ్రెంచి సేనలతో తీవ్రయుద్ధం

50 మందివరకు హతమైనట్లు 'టాప్' వార్తాసంస్థ ప్రకటన

దిగే ఫ్రెంచి పారాషూట్‌లపై కాల్పులు: ట్యునీషియా స్థావరాలపై అగ్నివర్షం

ట్యూనిస్, జూలై 20

బిజెర్టా నౌకాస్థావరంలో గాలిగుమ్మటాలద్వారా దిగుతున్న ఫ్రెంచి సైనికులపై టునీషియన్లు నేడు విమాన వ్యతిరేక శతఘ్నులను పేల్చారనీ, ఫ్రెంచి విమానాలు టునీషియన్ సైనిక స్థావరాలపై బాంబులు వేశాయనీ 'ట్యూనిస్ ఆఫ్రికా వార్తాసంస్థ' వెల్లడించింది

బిజెర్టావద్దనున్న తమ స్థావరం వదలి మెంజల్‌వద్ద ఫ్రెంచి సేనలు ట్యునిషియా సేనలతో తలపడ్డాయని ఈ సంఘర్షణలో 50 మంది హతమైపోవడమో గాయపడటమో జరిగిందని ట్యునిషియా వార్తాసంస్థ టాప్ ప్రకటించింది అయితే పారిస్ అధికారులు ఈ వార్త నిజ కాదనీ తమ సేనలు స్థావరంవదలి పోలేదని ఖండించారు

ఈ సంఘర్షణలలో 30 మంది ఫ్రెంచి సైనికులూ 6 గురు టునీషియన్ సైనికులూ గాయపడ్డట్లు తెలిసింది

టునీషియా అంతరంగికశాఖ కార్యదర్శి రాత్రి 'స్వచ్ఛంద సైనికులను పుద్దేశించి మాట్లాడుతూ ఒక గంటలో పోరాటానికి కదలండి అని మిమ్మల్ని నేను కోరవలసి రావచ్చునని అన్నారు

తమ సైనికులు మరుక్షణంగా అక్కడ దిగటానికి వీలుగా తమ విమానాలు హెచ్చరిక కాల్పులు మాత్రమే జరిపినట్లు పారిస్‌లో ప్రకటించారు

ట్యూనిస్ వార్తాసంస్థ కథనం ఈ విధంగా వుంది ఫ్రెంచి సైనికులు చాలా మంది గాలిగుమ్మటాల ద్వారా దిగటమయినతర్వాత ఫ్రెంచి విమానాలు బిజెర్టాలోని ట్యునీషియన్ సైనిక స్థావరాలపై మరుక్షణం పేల్చి బాంబులు వేయసాగాయి ట్యునీషియా సైనికులు ఎదురు కాల్పులు జరిపారు

టునీసియన్ల శతఘ్ని కాల్పుల దెబ్బలు తమ సైనిక నివాసానికి ముఖ్యంగా జనరల్ మెస్టే ప్రధాన కార్యాలయానికి తగిలాయని పారిస్‌లో అధికారవర్గాల వారు అన్నారు

బిజెర్టా కోస్తాలో ఫ్రెంచి యుద్ధనౌకలు కన్పించాయి వాటిని బిజెర్టా కొలనులోకి రానివ్వవద్దని తమ సేనలకు ఉత్తరువులిచ్చినట్లు టునీసియా రక్షణ శాఖ కార్యదర్శి ప్రకటించారు ఫ్రెంచి విమానాలు దాడులు ప్రారంభించినందున తామీచర్య తీసుకోవక తప్పలేదని అందులో తెల్పారు

టునీసియన్లు నిన్న అరెస్టు చేసిన 36 మంది ఫ్రెంచి సైనికులను యుద్ధ ఖైదీలుగా ఎంచుతారట

బిజెరానుంచి తమను తరిమివేయటమేదీ జరిగేదికాదనీ అయితే, ప్రస్తుత ఉద్రిక్త వాతావరణం, ప్రదర్శనలు చల్లబడినతర్వాత ఈ నౌకాస్థావరం సమస్యపై సంప్రతింపులకు తాముసిద్ధమేనని ఫ్రెంచిప్రభుత్వం టునీసియాకు తెలియచేసినట్లు తెలిసింది

ట్యూనిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి తమ ప్రభుత్వం పంపిన ఒక సందేశాన్ని నిన్న ట్యూనిస్ ప్రభుత్వానికి అందచేశారు దక్షిణసరిహద్దున తగాదాలోవున్న ప్రశ్నలను కొన్నిటిని పట్టుకొనటానికి టునీసియా అవలంబించిన పద్ధతులకు ఫ్రాన్స్ ఆక్షేపణ తెలిపిందనికూడా తెలిసింది

బిజెర్టా సమస్యను భద్రతామండలి ముందుకు తీసుకువెళ్ళే వుద్దేశంలేదని ఐక్యరాజ్య సమితిలో టునీసియా శాశ్వత ప్రతినిధిఅయినహబీబ్ బోర్గీబా విన్న వెలడించారు ఈ సంబంధమై వెలువడిన ఇరివార్తలు అబద్ధాలని కూడా ఆయన అన్నారు. ఏమిటి ప్రధాన కార్యదర్శిని తాము కలుసుకొని స్థితిగతులను వివరించేదామన్నారు. (ఈ బోర్గీబ్యూబా టునీసియా అధ్యక్షుని కుమారుడు)

బిజెరాలోగానీ, ఆ చుట్టుపట్ల గానీ వున్న తమ సైనికస్థావరాలూ, స్థావరాలలో ఏదీ టునీసియన్లవశం కాలేదని పారిస్‌లో అధికారవర్గాలవారు ప్రకటించారు

బిజెర్టా కొలువగట్టుపై వున్న 'రాపెథేరీ' లో భాగమైన ఒక స్థానం టునీసియన్ల వశమైనట్లు దీనికి ముందు టునీసియా వార్తాసంస్థ వెల్లడించింది.

స్త్రీలకు పొలం పని పురుషులకు ఇంటిపని!

చైనాలో తలక్రిందువ్యవహారం

పనినిబట్టి ప్రతిఫలం ఇవ్వాలని ఆడవాళ్ల ఆందోళన: పెకింగ్ రేడియో వెల్లడి

పెకింగ్, జూలై 19 కమ్యూనిస్టు చైనాలోని అనేక కమ్యూనులలో 'పనినిబట్టి ప్రతిఫలం,' ఇవ్వాలనే అభ్యర్థన ప్రజల నుండి వినవస్తున్నదని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది

(ప్రస్తుత అనూహ్య వాతావరణ పరిస్థితులలో అనేక కమ్యూనుల బాయకులు తమ వ్యయసాయ కార్యక్రమంలో పురుషులకు చేదోడువాదోడుగా ఉండటానికి స్త్రీలను ఇతోధికంగా రప్పిస్తున్నారు

బిత్తరాలబాటటం, పంటమానులు, ప్రకృతి విపరీతచేష్టలను ఎదుర్కోవటం మున్నగు కార్యక్రమాలల పాల్గొంటున్న రైతులలో 50 శాతం (ప్రస్తుతం స్త్రీలు అయితే స్త్రీలకు ఇచ్చేతూలి పురుషులకు లభించేతూలితో సమానంగా లేదు ఈ వ్యత్యాసాన్ని తొలగించాలని కమ్యూనులలోని స్త్రీలు గట్టిగా కోరుతున్నారని పీకింగ్ రేడియో ప్రకటించింది

వ్యవసాయ పనులలో ప్రావీణ్యత గడించిన స్త్రీలచేతలను పరిగ్రహించి ఆ స్త్రీలు వ్యవసాయ కార్యక్రమ నిమగ్నులై ఉండగా కొందరుపురుషులను వారి గృహకార్యక్రమాల నిర్వహణకు నియోగించాలని కమ్యూను బాయకులు చివరికి నిర్ణయించారని పీకింగ్ రేడియో వెల్లడించింది

విమాన ప్రమాదంలో 67 మంది మృతి

బ్యూనస్‌ఎయిరెస్, జూలై 19 ఇవటికి శతాబ్దమూలంగా 150 మైళ్ళదూరంలో ఒక అర్జంటీనా విమానం నేడు ప్రమాదానికి లోనయింది 60 మంది ప్రయాణికులు విమాన సిబ్బందిలోని ఏడుగురు మొత్తం 67 మంది మరణించారని భావిస్తున్నారు

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం

వజ్రోత్సవం

హైదరాబాదు, జూలై 19: శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం ఈ సంవత్సరాంతంలో వజ్రోత్సవాన్ని జరుపుకోబోతున్నది తెలుగుభాషకు సాహిత్యానికి 60 ఏళ్లుగా అవిరళసేవ చేస్తున్న రాజధానిలోని ఈ సాహితీ సంస్థ వచ్చే సెప్టెంబరునెలకల్లా తన 60వవార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది

వజ్రోత్సవాలు వైభవంగా జరపడానికి శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటయింది (రీయుతులు పోతుకూచి సాంబశివరావు (కన్వీనరు), జాతిరధి, ఆదిరాజు వీరభద్రరావు, డా॥ బి రామరాజు ప్రభృతులు సంఘంలో సభ్యులు

ఆంధ్రకు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

నిపుణుల సంఘం సిఫార్సు: మద్రాసుకు బాయిలర్ల ఫ్యాక్టరీ కేటాయింపు

న్యూఢిల్లీ, జూలై 19:

హైదరాబాదువద్ద నున్న రామచంద్రపురంలో భారత ప్రభుత్వం నియమించిన సాంకేతిక నిపుణుల సంఘం జెకోస్లవేకియా సహకారంతో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని నెలకొల్పుటకు నిశ్చయించారు.

మద్రాసు రాష్ట్రంలోని తిరుచ్చిలో భారీ బాయిలర్ల కర్మాగారాన్ని నిర్మించుటకు కూడా ఈ సంఘం నిశ్చయించింది సోవియట్ సహాయంతో ఖుషీకేర్‌లో రెండవ భారీ విద్యుత్పరికరాల ఫాక్టరీని నెలకొల్పుటకు నిర్ణయించింది

కోట్ల రూపాయల వ్యయంతోనిర్మించబోయే ఈ భారీ ప్రాజక్టుల పైవిధంగా స్థల నిర్ణయం జరిగింది సాంకేతిక రీత్యా ఆయాప్రాంతాల ప్రాధాన్యాన్ని గమనించి నిపుణుల సంఘం వాటిని ఎన్నిక చేసింది భారత ప్రభుత్వం త్వరలోనే వీటిని ఆమోదించగలదు లోక్‌సభ వర్షాకాలపు సమావేశంలో వీటిని గురించి ఒక ప్రకటన వెలువడుతుంది

ఆంధ్ర, కేరళ మద్రాసు మహారాష్ట్రాలలో నిపుణుల సంఘం 22 స్థలాలను పరిశీలించింది భూపాలం, నీటిసరఫరా, విద్యుత్ సరఫరా మొదలయిన వన్నీ పరిశీలించిన పిమ్మటనే పై స్థలాలను ఎన్నికచేశారు గాలిలో తేమ ఎక్కువగావున్న కారణంగా కేరళలో భారీ విద్యుత్పరికరాల ఫాక్టరీ ఫ్యాక్టరీ అవసరం లేదని భావించారు వెనుకబడిన ప్రాంతాలలో క్రొత్త పరిశ్రమలను నెలకొల్పాలనే ప్రభుత్వ విధానాన్ననుసరించి మున్నిత పరికరాల ఫాక్టరీలలో ఒకదానిని కేరళలో నిర్మిస్తారు

మొదట మున్నిక పరికరాల ఫాక్టరీ ఒకటి మాత్రమే నెలకొల్పుదామని అనుకున్నారట కాని రెండు ఫాక్టరీలను నిర్మించడానికి నిశ్చయించారు రెండవది రాజస్థాన్‌లో పెడతారు.

న్యూఢిల్లీ, జూలై 19 భారత దేశాన్ని దర్శించవలసినదిగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ పంపిన ఆహ్వానాన్ని తాయ్‌లాండ్ రాజు భూమిఫోల్ అతుల్యతేజ్, రాణి సిరికిటేలు ఆమోదించినట్లు విదేశాంక వ్యవహారాలశాఖ జారీచేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది

త్వరలో విడుదల!
దేవకన్యల వివాహమాడి దివినుండి స్వర్గమును భువికి తెచ్చిన
మానవ వరుని మధుర గాథ.



విజయా వారి
జగదేకవీరుని కథ
డైరెక్షన్: కె.వి.రెడ్డి, B.Sc (HONS)
రచన పింగళి నాగేంద్రరావు సంగీతము పెండ్యాల నృత్యము. పసుమర్తి. కళ గోఖలే, కళాధర్..ఫొటోగ్రఫీ బర్ట్లే రికార్డింగ్. శివరామ్, B.A B.Sc

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంకేతిక విద్యాశాఖ

హైదరాబాద్, నైజామాబాద్, కాకినాడ, యందలి పారిశ్రామిక శిక్షణ సంస్థలలో 1961 ఆగస్టు కోర్సుకు సంబంధించిన వృత్తి విద్యలలో ప్రవేశములు

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది వివిధ పారిశ్రామిక శిక్షణ సంస్థలలోను పలు పలు రకములైన వృత్తి విద్యలయందు శిక్షణ పొందుటకై అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

ఆంధ్ర ప్రాంతము :

కాకినాడ, ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు

1 కత్తిరింపు, దర్జీపని
2 పాదరక్షల తయారు

తెలంగాణా ప్రాంతము :

హైదరాబాద్, ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటు

1 కత్తిరింపు, దర్జీపని
2 నూటు శేషులు మరియు యితర రకములైన తోలు సామగ్రి తయారు చేయుట.
3 పేము అల్లికము, బెదురు పనులు
4 అందమైన అలంకరణ వస్త్రముల చేతి శిల్ప పని
5 ఉన్ని వస్త్రముల చేతి నేత పని

నైజామాబాద్, ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటు

1 కత్తిరింపు, దర్జీపని

దరఖాస్తులు పాదాభాగమున పైగ్రాని పంపవలెను అందులో యీ క్రింది వివరములు తెలుపుతూ, అభ్యర్థి ప్రవేశముగోరు పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ అడ్రసునకు 31-7-61 తేదీన గాని అంతకు ముందుగాగాని చేరునట్లు దరఖాస్తులు పంపవలెను

ప్రవేశపు దరఖాస్తు వివరములు

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్
(శిక్షణనిచ్చే ప్రిన్సిపాలునకు పంపవలసిన వివరములు)

1. అభ్యర్థి పేరు, * కాశ్యపశిష్టమైన చిరునామా
(* విద్యార్థి ప్రవేశము పొందిన తరువాత స్థానిక అధికారుల ద్వారా విచారింపబడును)
2. తండ్రి/సంరక్షకుడు పేరు వృత్తి, అడ్రసు
3. బదులు ఉత్తరములు పంపవలసిన అడ్రసు
4. వయస్సు (ఇంగ్లీషు సంవత్సరముల ప్రకారం దరఖాస్తు చేయుటకై)
5. విద్యార్హతలు (ఎస్ ఎస్ ఎల్ సి పరీక్ష అయివున్నగాని దానికి సమానమైన పరీక్ష అయివున్నగాని, మార్కులు తెలుపవలెను)
6. లోగడ వృత్తి అనుభవము యున్న ఆ వివరములు
7. షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు జాతులకు చెందిన వ్యక్తి అయినచో పూర్తి వివరములు తెలుపవలెను
8. కాందిశీకులకు చెందిన వ్యక్తియా (‘ఔను’ లేక ‘లేదు’ అని తెలుపవలెను)
9. మాజీ సైనికోద్యోగియా / స్త్రీయా? (‘ఔను’ లేక ‘లేదు’ అని తెలుపవలెను)
10. అభ్యర్థి లోగడ యెప్పుడైన గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ లేబర్ (డి జి ఆర్ & ఇ) వారిచే నడుపబడు యే ట్రెయినింగ్ సంస్థలో గాని ప్రవేశము పొందియున్నాడా?
11. పై 10-వ అయిటమునకు “ఔను” అని అభ్యర్థి జవాబు ప్రవేశపెడుట శిక్షణ భర్తీ కాకముందే ఆ సంస్థను వదలుటకు కారణము తెలుపవలెను
12. స్కాలర్‌షిప్ కోరదలచిన అభ్యర్థి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుపవలెను
(i) అభ్యర్థి పూర్తిగా లేక కొంతవరకు తండ్రి లేక యే యితర బంధువు లేక సంరక్షకునిపై ఆధారపడి వున్నాడా?
(ii) తండ్రి/సంరక్షకుని సరాసరి నెల రాబడి
(iii) తండ్రి/సంరక్షకుడు చెల్లించే సరాసరి ఆదాయపు పన్ను
(iv) తండ్రి/ సంరక్షకుడు పాలీనా విధిగా చెల్లించే ప్రావిడెంటు ఫండు లేక ఇన్సురెన్సు మొత్తం
(v) అభ్యర్థి మరియు/లేక తల్లిదండ్రులు సంరక్షకుడు స్వంత యింటిలో ఉన్నాడా/అద్దెఇంటిలోనున్నాడా
(vi) తల్లిదండ్రులు/ సంరక్షకునిపై ఆధారపడియున్న వారి సంఖ్య
(vii) అభ్యర్థిపై ఆధారపడియున్నవారు
13. అభ్యర్థి శిక్షణ పొందగోరు వృత్తి పరుపక్రమమును తెలుపవలెను

2
4

నాకు తెలిసినంతవరకు పైన 1 నుండి 12 వరకుగల అయిటములకు యివ్వబడిన వివరములు సరియైనవని నేను ధృవపర్చుచున్నాను

శిక్షణకు ఎన్నుకోబడిన యెడల, శిక్షణ పొందుటకై నన్ను పంపే యే సంస్థయందుగాని ట్రెయినింగు సెంటరునందుగాని, శిక్షణ పొందుటకు నేను తయారుగా నున్నాను

నేను “క్యాపస్ సస్” క్రింద రూ 10/-డిపాజిటు చేయవలెనియు, సెంటర్ యొక్క క్రమశిక్షణ నిబంధనల ప్రకారం నడుచుకొనవలెనియు, నాకు అప్పగించిన పనిముట్లు, పరికరములు జాగ్రత్తగా వాడుకొనవలెనియు, కోర్సుపూర్తి కాకముందే నా అంతట నేను సంస్థనుండి వెళ్ళిపోరాదనియు తెలిసికొంటిని నేను యీ నిబంధనలు పాటింపకపోయినచో ప్రభుత్వమువారు నా శిక్షణకై వెచ్చించిన సొమ్ము నాదగ్గరనుండి రాబట్టుకొనుటకు లేక వారికి న్యాయమని తోచే మొత్తమును రాబట్టుకొనుటకు నేను సమ్మతించుచున్నాను నేను సెంటరులో చేరగానే యిట్టి అగ్రిమెంటు వ్రాసియివ్వగలను మరియు నా తల్లిదండ్రుల లేక సంరక్షకుల నుండియు, మరొక పెద్దమనిషి నుండియు యిటి పూచీలు తీసి యివ్వగలను (ప్రాస్పెక్టస్‌లో తెలిపిన ప్రకారం, అభిరుచి పరీక్షలో నేను పాసవ్వకపోయినయెడల, యీ శిక్షణలో వుండుటకు నాకిష్టత్లేకయు వుండదనియు నేను తెలిసికొంటిని

తేదీ అభ్యర్థి సంతకము

శిక్షణ & వయస్సు

వృత్తి విద్యలలో శిక్షణ కాలము ఒక సంవత్సరము మాత్రమే 1961 ఆగస్టు 1 వ తారీఖునకు శిక్షణ పొందు అభ్యర్థులు 16 సంవత్సరములపైనను 25 సంవత్సరములకులోపుగ నుండవలెన వయస్సునకు సంబంధముగాకుండా నుండిన యెడల రాష్ట్రములోని ఎక్స్‌సర్వీసువారగూడ ప్రవేశమునకర్హులు నిమ్నజాతి, నిమ్నతెగలకు చెందిన అభ్యర్థులకు పరిమితి 3 సంవత్సరములవరకు పడలింపబడును

విద్యార్హతలు పై కోర్సులకు ప్రవేశముకోరు అభ్యర్థులు ఎస్ ఎస్ ఎల్ సి కి తెండ-తరగతుల (కండితరగతిలో ప్యాసుఅయికాని, లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వారు యిందుకు సమమైనదని గుర్తించియున్న మరే విద్యలోగాని ప్యాసైయుండవలయును దరఖాస్తుదార్లు ఇతర విధముల అర్హులైనయెడల తగిన శేషులలో వయస్సు, విద్యార్హతల నిబంధనలు కొంతవరకు సడలింపబడును

కాకినాడ ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ లో ప్రవేశమును కోరు అభ్యర్థులు ఆంధ్రప్రాంతములోనే, నివాసమునకలిగియుండువారుగా నుండ

(మిగతా రెండవ కాలంలో)

పండిత శ్రీ పాలాచార్యులవారి
శివామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17

హెడంజా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

ప్రకటన

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, పొదుకూరు మహిళా విద్యాలయంలో కండెన్సరు కోర్సు (మెట్రిక్యులేషన్) లో చేరుటకు 23-7-61 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలనుండి 13 వ తారీఖులలో శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి భవనమందు ఇంటర్వ్యూ జరుగును హాస్టలు సౌకర్యం పొందినవారు, దానికి సరిగా లేని విజ్ఞానము కలిగిన ఆసక్తి కలుగల విద్యార్థినులు మాత్రమే హాజరు కావలెను 20 సంవత్సరములకు 30 సంవత్సరములోపువారు మాత్రమే అర్హులు స్కూలు సర్టిఫికెట్టు, కాండక్టు సర్టిఫికెట్టువిధిగా చూపవలెను సెంట్రల్ బోర్డు గ్రాంటుతో ఉచిత భోజనాది సౌకర్యాలివ్వబడును కార్యదర్శిని, కొల్లి పున్నమ్మ మహిళాసమాజం, మోగుకూరు

నరసాపురం కాలేజీ విద్యార్థులసమ్మె విరమణ

నరసాపురం, జూలై 14 : ఒక అధ్యాపకుని తీసివేసినందున నరసాపురం కాలేజీ విద్యార్థులు ప్రారంభించిన సమ్మెను ఇప్పుడు విరమించారు ఎలాంటి సంఘటనలు జరగలేదు కాలేజీలో కొంత విద్యార్థులు ప్రోత్సాహంతో ప్రవేశిస్తున్నారు

అపూర్వ నట సమ్మేళనము!
తప్పక చూడండి!
రిపబ్లిక్ ఆర్ట్ థియేటర్సు వారి
‘అలెగ్జాండర్’ (తెలుగు చిత్రం)
21-7-61 రాజా అణ్ణామలై హాలులో సా॥ 6-30 గం॥కు
కాంతారావు *రాజనాల *టి జి కమలాదేవి నటింతురు
రేట్లు రు 10, 5, 2, 1

కనుబడలేదు

44729 Cll రెండవ SSLC రికార్డు తిరుపతి పైన్యసేవలలో పోయినది దొరకినవారు క్రింది అడ్రసుకు తెలియజేయగలరు రూ బహుమతి యివ్వబడును యస్ వెంకటస్వామి కొండకాలవ వీధి, ప్రొద్దుటూరు

శ్రీ వెంకటేశ్వర సంగీత & నృత్య కళాశాల, తిరుపతి

కొత్తగా పిల్లలకు వోకల్ మ్యూజిక్ డిగ్రీకోర్సు & సంగీత & నృత్య విశారద కోర్సులకు దరఖాస్తులను 1961 జూలై 29 లోగా కోరబడుచున్నవి కావలసినటువంటి వివరములను ప్రిన్సిపాలు వద్దనుండి పొందగలరు

వి అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర & కరస్పాండెంటు
టి టి దేవస్థానము, తిరుపతి 17-7-61

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి దుర్వ్యసనురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీరు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు గ్రామము లేక నగర వివరములున్నూ, మీ వివరాలు చిరు నామాయమున్నూ పంపినచో వ్రాసి పంపండి జ్యోతిశాస్త్రము లోని రహస్య గణితము మూలముగా మీకు గుణించి మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత కూర్మము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి పెద్దలు, మార్పులు, ఆరోగ్య విషయము పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని పేపములు, లాటరీ, అకస్మాద్రవ్య లాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మీనామారీగా వ్రాసి రు 1 25 వ పైబడు మాత్రము విపి గా పంపగలము (విపి. ఖర్చులు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మీ పూచీపైన పంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల సొకము వాపసు ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt Dev Dutt Shastri Raj Jyothish AP 3) JULLUNDUR CITY

డెన్మార్క్ ప్రభుత్వ స్కాలర్‌షిప్పు 1961-62

డెన్మార్కు ప్రభుత్వము నుండి మంజూరు చేసివున్న యీ క్రింది రెండు స్కాలర్‌షిప్పులు పొందగోరువారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి (i) ఫోక్ హైస్కూలు మరియు అందువలన ఇండియాలో గ్రామీణవిద్యపై రాగల సమస్యలు (ii) వయోజన విద్యలో యేదేని ఒక ప్రత్యేక విషయము

కాలపరిమితి 8 నెలలు — 1961 సెప్టెంబరు 1 వ తేదీనుండి

విలువ (i) జేనిస్ క్రోనర్ 4,620 (రు. 3186 20) టర్కునకు (ii) జేనిస్ క్రోనర్ 1,200 (రు 825 సుమారు) డెన్మార్కునకు రాక పోకల ఖర్చులున్నూ (iii) ఈ చదువులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫీజు మరియు యితర ఫీజులున్నూ అవసరమైన మిషోయింపులు

అర్హతలు : అభ్యర్థులు గ్రామ ప్రాంతి సంస్థలలో ఉపాధ్యాయులుగా వుండవలెను, లేక పోపల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పనిచేయుచుండవలెను డిస్ట్రిక్టు పోపల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ల సెక్షనులలో గాని, స్టేటు రైతుకూలి సంఘాలలో వుండవలెను అభ్యర్థులు పిపార్సు చేయబడవలెను విద్యాయోగ్యతలు ఎం ఎ డిగ్రీ, ఆయా శాఖలలో మూడుఏండ్ల అనుభవం

వయస్సు 1961 సెప్టెంబరు 1 వ తేదీనాటికి 35 ఏండ్లకు పైబడరాదు

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 1961 ఆగస్టు 10 వ తేదీ దరఖాస్తులు, ఇతర వివరములు కావలసినవారు క్రింది అడ్రసుకు వ్రాయవలెను

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్
స్కాలర్‌షిప్స్ డివిజన్—సెక్షన్ Sch 1,
రూమ్ నెం 21 ‘1’ బ్లాకు న్యూఢిల్లీ
DA 61/339

(మొదటికాలం తరువాయి)

వలెను అదే విధముగా హైదరాబాదు & నిజామాబాదులో ప్రవేశముకోరు అభ్యర్థులు తెలంగాణా ప్రాంతవాసులుగా నుండవలయును

పై రెండు ప్రాంతములలోను లభింపగల ఖాళీల వివరములు ఆయా కేటగరీల కెదురుగా యీ దిగువ తెలుపబడియున్నది

నిమ్నజాతి	12½%
నిమ్నతెగ	5%
పోటీ సీట్లు	82½%

స్కాలర్‌షిప్పులు శిక్షణ ఉచితముగా యివ్వబడును శిక్షణ పొందు వారిలో 1/3 వంతు మందికి నెలకు రు 25 వంతున స్కాలర్‌షిప్పు యివ్వబడును ఇందులో నిమ్నజాతికి 12 1/2% న్నూ, నిమ్నతెగకు 5% న్నూ వారి సీట్లను బట్టి స్కాలర్‌షిప్పు దామాషాన కూడా యివ్వబడును ప్రవేశము పొందు ఎక్స్‌సర్వీసుమెన్ లకు స్థయి పెండుగా నెలకు రూ 40/- & వారి విడ్డలకు నెలకు రు 25/-ను, పోస్టువారీ కీక5స్ర్కిక్షన్ ఫండునుండి ఇవ్వబడును

ప్రతి దరఖాస్తులోను యీ క్రింది చాకుమెంట్లు జతపఱుపఁబడియుండవలెను

1 విద్యార్హతలను చెలుపు పరిశ్రేడు కాపీ
2 విద్యార్హతను చెలుపు మార్కుల లిస్టుల కాపీ
3 వయస్సును తెలియజేయు సర్టిఫికేటు కాపీ
4 నిమ్నజాతి, నిమ్నతెగలకు చెందినవారైనయెడల ఆ జాతికి చెందినట్లు తెలియజేయు సర్టిఫికేటు
5 నేటివిటీ సరిఫికేటు
6 ఎక్స్‌సర్వీసుమెన్ లేక వారి విడ్డలు గాని దానిని ఋజువుపరచుటకు నిర్ణయింపబడిన వారి సర్టిఫికేటు

దరఖాస్తులను ఆయా సంస్థల ప్రిన్సిపాలుగారికి వ్రాసికొనవలయును గాని, యితర ఆఫీసులకు వ్రాసి పంపరాదు అసంపూర్తిగా పంపబడు దరఖాస్తులను అంగీకరింపబడగు విద్యార్హతలు ఒక్కటే విధముగా నుండుటచే స్త్రీలుకూడ దరఖాస్తు చేసికొనుటకు అర్హులగలరు

హైదరాబాదు, హైదరాబాదు

సాంకేతిక విద్యా డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్

ఇంపీరియల్ క్రికెట్ సభ

దక్షిణాఫ్రికా సభ్యత్వానికి ఎమ్. సి. సి. సుముఖత

వచ్చే సమావేశంవరకు చర్చ వాయిదా

లండన్, జూలై 17 :

ఇంపీరియల్ క్రికెట్ మహాసభలో దక్షిణాఫ్రికా సభ్యత్వాన్ని కొనసాగించడమా లేదా అన్న విషయంపై నిర్ణయాన్ని మహాసభవారు ఈసారి జరిపే సమావేశానికి వాయిదావేశారు

ఈ విషయమై చర్చించేందుకు తీరికాలంలో సమావేశం ఏర్పాటుకాలేదు సాధారణంగా ఏ వాది కొక్కసారి సమావేశం జరుగగల దని అధికారిత్వా తెల్పబడింది

మహాసభ ఎజెండా తయారు చేసే టప్పటికి దక్షిణాఫ్రికా కామన్‌వెల్త్ సభ్యత్వాన్ని పొందివున్నది అందు చేత సభ్యత్వం రద్దు సమస్య దర్చనీయాంశాల పట్టీలులేగు అయినా ఈ సమస్యపై మహాసభలో సుదీర్ఘ చర్చ జరిగింది ఆ సమయంలో దక్షిణాఫ్రికా ప్రతినిధి సభకు హాజరుకాలేగు

ఎమ్ సి సి సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ సి గిఖిత్ విలేఖరులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఏమి జరిగేది దక్షిణాఫ్రికాతో అక్కడా, ఇక్కడా పోటీ చెయ్యడమే తమ అభిలషితమై వున్నదన్నారు

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ లో న్యూజిలాండ్ జట్టు ఈ సంవత్సరం పర్యటించడం జరుగుతేనే, వాటిమ్యాచిగు లను పోటీలు అధికారమైనవిగా పరిగణించబడగలవని ఆయన అన్నారు

మద్రాస్ లో వై ఎమ్ సి ఏ బాస్కెట్‌బాల్ పోటీలు

హైదరాబాద్ కోయంబత్తూర్ మ్యాచికి అంతిరాయం

మద్రాసు, జూలై 19 నేటి సాయంకాలమిక్కడ రాయపేట వై ఎమ్ సి ఏ బాస్కెట్‌బాల్ టోర్నమెంటుకు పోలీస్ కమిషనర్ శ్రీ ఆర్ ఎమ్ మహాదేవన్ ప్రారంభోత్సవం చేశారు

మొత్తం 10 టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నవి

మొదటి పోటీ హైదరాబాద్-కోయంబత్తూర్ లకు జరిగింది 11 నిమిషాల 11 సెకండుల సేపు ఆటసాగిన మీదట కుంభివృష్టిపడి ఆట నిలిపి వేయబడింది అప్పటికి హైదరాబాద్ 61-84 పాయింటతో అధిక్యత కలిగివున్నది సంపద్దీన్ (హైదరాబాద్) 16 పాయింట్లు సాధించాడు ఆయన షాట్ షాట్స్ గొప్పగా వున్నవి, —

అప్పల రాజుచే రెండు గోలులు

కలకత్తా, జూలై 19 నెడక్కడ కలకత్తా సివియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలలో బి. ఎన్ రైల్వే సెంటర్ ఫార్వర్డ్ శ్రీ అప్పలరాజు పోటీ చివరి మూడు నిమిషాలలో అగ్గువ రీతిలో రెండుగోలులు కొట్టి ఆర్యనులపై తన జట్టు విజయానికి ముఖ్య కారకులైనారు

ఈ పోటీ ఆద్యంతం రసవత్తరంగా సాగింది

హైదరాబాద్ ఫుట్‌బాల్ మ్యాచి “డ్రా”

హైదరాబాద్, జూలై 19 నేటి సాయంకాలమిక్కడ ఫతేమైదానంలో మొదటి డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో హైదరాబాద్ స్పోర్టింగ్ హైదరాబాద్ కగోల్‌లుమగ్గ మ్యాచి చెరి రెండుగోలులతో “డ్రా” అయింది

విరామ సమయానికి స్పోర్టింగ్ 1-0 గోలుతో ఆధిక్యం వహించి వున్నది

స్పోర్టింగ్ జట్టు ఇన్‌సైడ్ లెఫ్ జహూరి ఔట్ సైడ్ రైట్ కయిసాన్ చెరి ఒకగోలుచేయగా హీరోస్ సెంటర్ ఫార్వర్డ్ ఘౌస్ రెండు గోలులు సాధించి నిజమైనహీరో అని అనిపించుకొన్నారు

“అయితే, ఇటీవలి ఆలోచనలలో ఆర్థిక పురోగతికి సంబంధించిన పరిస్థితి పై స్థూలపరిశీలన లోపిస్తున్నది తిత్తి

ఆర్థికాభివృద్ధికి నిరంతర కృషి

అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ భావాలు

మద్రాసు, జూలై 20.

ఆర్థికాభివృద్ధిఅనేది నిరంతరాయంగా జరుగవలసిన పని ఏ దశలో ఏ విధానం అవసరమో చూచి నిర్ణయించుకొంటూ ఈ కృషి కొనసాగించుకోవాలి అని అమెరికా రాయబారి జాన్ కెనత్ గాల్‌బ్రేత్ నిన్న చెప్పారు

ఒక దేశానికి ఒక దశలో పనికి వచ్చిన విధానం మరొక దేశానికి పనికి రాకపోవచ్చునని కూడా ఆయన అన్నారు

“కనుక అమెరికా అనుభవాలన్నీ భారతదేశానికి పనికివస్తా యనుకోవటం పొరపాటు అట్లానే భారత అనుభవాలన్నీ దహోమీకి బాడ్‌కి కూడా సరిపోతాయనుకోవటం పొరపాటు” అని శ్రీ గాల్‌బ్రేత్ స్పష్టపరిచారు

అమెరికా బాయబారి మంగళవారం నాడు మద్రాసు వచ్చారు ఆయన మద్రాసు యూనివర్సిటీ సెనెట్ హాలులో “ఆర్థికాభివృద్ధి విస్తృత దృష్టి” అనే అంశంమీద ఉపన్యసిస్తూ పై విధంగా చెప్పారు

అసలు ఒక దేశంలో కూడా ఒకే రకపు అభివృద్ధి విధానం సరిపోతుం దనటానికి వీల్లేగు భారత్ వంటిదేశం అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగిపోతున్న కొలదీ అభివృద్ధి సమస్యలను గురించి దాని దృష్టి మారుతుంటుంది అన్నారు శ్రీ గాల్‌బ్రేత్ ఈ క్రింది అభిప్రాయాలుకూడా వెలిబుచ్చారు

“ఆ విధంగా కాలక్రమేణా ఇంతకు ముందుకంటే విదేశీ సాంకేతిక సహాయ ప్రాముఖ్యం తగ్గిపోతుందని చెప్పాగా భారతదేశం సాంకేతికులతో పని లేకుండా సాంకేతిక విజ్ఞానాన్ని ఇతోధికంగా లభింప జేసికోగలుగుతుంది”

“మీ అవసరాలకు పెట్టుబడి కీలకం కాగా, పెట్టుబడి యంత్ర ప్రసారాన్ని పెంచుకోవలసిన సమస్య కు, దాన్ని వినియోగించు కోవే సామర్థ్యాన్ని పెంపొందించుకోవ వలసినంత ప్రాముఖ్యం ఇవ్వవలసిన లేదని చెప్పసాహసిస్తున్నాను” అన్నారు.

ఆఫ్రికా, ఆసియా ఖండాలలో నూతన రాజ్యాలలోనూ, పాశ్చాత్య రాజ్యాలలోనూ ఆర్థికాభివృద్ధి తిప్పని సరి అని గుర్తించటం జరిగిందంటూ శ్రీ గాల్‌బ్రేత్ “ఇంకా ఎంతో తీక్షణమే జరగాలసేది ఈ ఇరవయ్యో శతాబ్దపు ఆలోచన”

లితంగా వెనకపడిన ఏ దేశంలోనైనా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి, సుశిక్షితులైన మనుషులు ఉన్నట్లయితే అభివృద్ధి సుసాధ్యమనే ఆలోచనకు రావటం జరిగింది ప్రపంచంలో అధిక ప్రాంతంలో అభివృద్ధి సమస్యకు సంబంధించే ఇటువంటి పరిశీలన ఫలప్రదంగా ఉన్నది పలుదేశాలలో పటిష్టమైన ప్రభుత్వం విద్య పాంఘిక న్యాయం లేకపోవటం అతిముఖ్య సమస్యలుగా ఉన్నవి ఈ అటంకాలను తొలగించుకోవిడ పెట్టుబడులు, సాంకేతిక సహాయం లభించటం కష్టం “వెనుకబడినదేశాలలో పెట్టుబడుల సాంకేతిక సహాయం, ప్లానింగుకి ప్రాముఖ్యమిచ్చే అభివృద్ధిలోప పరిశీలనా దృష్టి భారతదేశానికి ఒక తప్పక కలవర పరిస్తుంది ఇక్కడ పటిష్టమైనప్రభుత్వం ఉన్నది ఇక్కడ ప్రజలకు చెప్పకోదగినంత చదువు ఉన్నది ఇక్కడ పరిపాలన, వాణిజ్య రంగాలలోనైనా పుణ్యరీతి ఉన్నది. సాంఘిక న్యాయ, సాంఘిక ప్రగతి లక్ష్యాలు సాధనకు నిర్దిష్ట కార్యక్రమాలున్నవి ప్రజలలో కొంగోలు శక్తి జాస్తిగా ఉన్నది లాభాల ప్రమాణం తక్కువగా ఉన్నది విదేశాలనుంచి రావలసిన పెట్టుబడి సరళరా సమస్యతీవ్రంగా ఉన్నది ఈ పరిస్థితులలో పెట్టుబడులకు ఆకర్షకమయిన విషయంలో అత్యధిక శ్రద్ధచూపటం సమంజసం.”

అయితే భారతదేశఅనుభవంతో అన్ని దేశాలలో అభివృద్ధికృషిని జతిపరచటం తగదని రాయబారి హెచ్చరించారు భారత్ పెట్టుబడులు, సాంకేతిక సుశిక్షితులసమస్య లేముఖ్యమైనవి గాబట్టి ప్రతి చోట ఇవిమాత్రమే అవరోధాలనుకోవటం బరుగుతున్నది”

శ్రీ గాల్‌బ్రేత్ ఇట్లా వక్కాణించారు “ఒకటి జరుగుతుంటే మిగతా అవసరాలు వస్తుంటవి ఆయాదేశాల జనాభాను బట్టి ఆధారాలనుబట్టి ఈ అవసరాలు మారుతూ ఉంటవి ఈ మిగతా ఆటంకాలు లేకుండా పని పోయే దేశాలకే అభివృద్ధికి పెట్టుబడులు కీలకమవుతవి అన్ని దశలలోనూ సాంఘిక వ్యవస్థ ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా ఉండాలి

“అభివృద్ధి ప్రజాస్వామిక కార్యం ప్రజాసహకారం లభించవస్తుతే అది సాధ్యమవుతుంది ప్రజలకు ప్రయోజనం ఉన్నప్పుడే వారి సహకారం లభిస్తుంది”

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ:1-50: సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ:1-30 సా: 6: రా: 9]

శనివారం, జూలై 22

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాత్ 6 35 భక్తి రంజని 6 55 కార్యక్రమ వివరణ 7-15 విజయవాడ బలె 7 45 సంగీత శిక్షణ 8-15 హిం వా 8-30 రవీంద్ర సంగీతం

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12 10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1 వనితావాణి (విజయవాడ రేడియో) 1-30 లలిత సంగీత్ 2 బి బలె 2-10 ఉ వా 2-20 బి బలె 3-45 బాలానందం 4-15 ప్రసార సమాప్తి

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడ శ్రోతలకు 7-15 ప్రసంగము (హిందీ) 7 30 ప్రసంగము (విజయవాడ రేడియో) 7-40 ప్రసంగము (ఉర్దూ) 7-50 విరామ సంగీతం 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-15 అబ్దుల్ కరీమ్‌ఖాన్ శాస్త్రీయ సంగీత్ 8 30 కడెకొయ్యన్యూస్ రీలే 8 40 విరామ సంగీతం 8-45 నేటి ప్రసంగము 9 15 ఉ బా 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11 వాతావరణ సూచన

హైదరాబాదు (బి)

(49 02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బలె

(40 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ బలె 12-10 పాఠాల సావిత్రీదేవి 12 30 ఎ బలె 2 పాఠాల సావిత్రీదేవి 3-45 ఎ బలె

(50 12 మీటర్లు)

సా॥ 6 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలె 7-40 ప్రాణకీ సుగమ్ సంగీత్ 8 ఎ బలె 9-15 కలిసి వుందాం (వాటిక) 9 30 ఎ బలె 11 ప్రసార సమాప్తి

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6 30 శుభోదయం ప్రసార విశేషాలు 6-35 భక్తి రంజని శ్రీ వేంకటేశ సుప్రభాతం 7-15 శిష్ట బ్రహ్మయ్య శాస్త్రి బయోలిన్ 7 45 సంగీత శిక్షణ 8-15 హిం వా

మ॥ 11 30 లలిత సంగీతం 11 40 ఉన్నత పాఠశాలలకు 12-10 బయోలిన్ యుగళం నీలయవిద్వాంసులు 12 30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు రేడి) 1-00 ‘వనితావాణి’ స్త్రీల కార్యక్రమం 1-30 కందుకూరి రామభద్రరావు గేయాలు 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 భూతలస్వర్గము కాశ్మీరము (సంగీతం 7 40 భక్తి సంగీతం 8 00 శిష్ట బ్రహ్మయ్యశాస్త్రి బయోలిన్ 8 20 (ఢిల్లీ రేడి) 8 40 లలిత సంగీతం 9-15 వాటిక (హైదరాబాద్ రేడి) 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-00 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 తుది ప్రాడల్‌గళ్, 7-10 నేటి కార్యక్రమ వివరణ (తెమిళం) 7-15 వా 7 30 కె ఆర్ గణపతి: వేణువు, 7-45 ‘రేడియో కెయిది మలర్’ వార్తావాహిని, 8-00 మధురగీతం,

మ॥ 1 00 కదంబం, 1-30 గానమంజరి, 1-40 హిం వా 1-50 గీతమంజరి 2 00 ఆ వా 2-10 వయొలిన్ యుగళం నీలయవిద్వాంసులు

సా॥ 5 30 ఎస్ వి కృష్ణమూర్తి, 6-05 ప్రాంతీయ కెయిదిగళ్, 6-15 (గామములకు (తిరుచ్చి రేడి) 7-15 వా. 7-30 పళని విజయలక్ష్మి 8 40 రక్కిణి రాజన్ వీణ, 8 80 ఫ్లూట్ రేడి, 8 40 వాద్య సంగీతం, 8-4 క్లారినెట్ నీలయవిద్వాంసుడు, 9-00 కె ఎస్ నారాయణస్వామి వీణ, 9 80 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11-00 వాతావరణ సూచన

మద్రాస్ (బి)

(211 8 మీటర్లు)

ఉ॥ 6-55 మద్రాస్ ఎ బలె, 7-15 ‘సుప్రభాతమ్’ సంస్కృత కార్యక్రమం, 7-30 ఎ బలె, 7-45 ఎ బలె

మ॥ 1-00 ఎ బలె, 1-40 గీతమంజరి, 2 00 మధురగీతం 2-10 మత్తుకుక్క బియల్, పిల్లల కార్యక్రమం

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5 50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6-05 ఎ బలె, 6 15 కార్యక్రమ వివరణ (తెమిళం), 6-20 టి పి శివశంకరన్ వేణువు, 7-15 సంగీతమాల, 7 30 చెమ్మాన్ వాటిక (మలయాళం), 8-30 మహారాజ జయరామ్ సంతోషం, 9 25 వాద్య సంగీతం, 9 80 పాశ్చా

రావోయి చిన్నోడ...
రావోయి సిగ్గేల

రూ 5 లు ఏ బ్యాంకులో ఆదా చేదామా అని భయమెందుకు? విన్నయమెందుకు నీకు నమ్ము ఐ బి బి లో నీవే గొదవమైన కాతాదారుడవు. స్నేహభావంతో సహకార సేవ చేయుటయే మా ధర్మము. నీ మొత్తమెంత కొంచమైనా సరే మా కది చిన్నదికాదు

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీస్, మద్రాసు

యమ్ ఏటి ముత్తయ్య
హెయిర్ మెన్

పి. ఏ. దొరైకన్ను
జనరల్ మేనేజర్



పదాన్యులకు విజ్ఞప్తి: ఉదారంగా విరాళాలిచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యంకావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసర ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుండేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకంద్వారా శ్రీశైల మల్లికార్జునస్వామి పునరుద్ధరణ కార్యక్రమాలానికి ఉద్యమిం చింది పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్న నిధి సేకరణ కి షిని వితరణశీలురైన విన్నలు పెద్దలు భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక విజ్ఞప్తి చేస్తున్నది

నేటి విరాళాలు

మద్రాసు, జులై 20 శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు

	రు న
కల్వ సూర్యనారాయణ గుప్త హైదరాబాదు	516 00
శ్రీమతి మంతెన రంగనాయకమ్మ హైదరాబాదు	232-00
బయలాజికల్ ప్రాడక్ట్సు, లిమి, హైదరాబాగు	232-00
మల్లిపూడి ఎళ్ళంరాజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు	116-00
దేశభట్ల విశ్వనాథం హైదరాబాదు	50-00
కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఏలూరు	30 00
పైడి వెంకటేశ్వర్లు హైదరాబాగు	25 00
శ్రీమతి పి. సుభద్రాదేవి మద్రాసు	10-00

మద్రాసులోని అమృతాంజనం కంపెనీ పిబ్బంది విరాళాలు:

యస్ శ్రీరామమూర్తి	1-00
పి రామస్వామి	1 00
పి రామారావు	1 00
ఆర్ శ్రీనివాసన్	1-00
యం రషీద్	2 00
ఆర్ నటరాజన్	2-00
ఆర్ గోపాలకృష్ణన్	2-00
టి అగ్ అరుణాచలం	2-00
ఎ అరుముగం	1 00
బి సుందరం	2 00
యస్ గోపాలకృష్ణ గుప్త	1-00
ఎ సుబ్రహ్మణ్యం	1 00
జి కె రామమూర్తి	1-00
కె కృష్ణ	1-00
పి యస్ సుబ్రహ్మణ్యం	1-00
యస్ శివప్రసాద్	3 00
యం యస్ గణేశన్	1-00
సి రాజమాణిక్యం	1 00
ఎ సదాశివన్	1 00
ఎ ఆర్ గోవిందస్వామి	1-00
ఆర్ కాశీయ్య	2 00
వినాయకం	1 00
పి దక్షిణామూర్తి	1 00
బి ఏ పట్టాభి	1-00
సి సెల్వరాజ్	1-00
కె సోమసుందరం	1-00
కె గురుప్రసాద్	2-00
కె గాలయ్య	1 00
మోహన్‌లాల్	1-00
డంకా ప్రసాద్	1-00
రామప్రసాద్	1 00

త్రియూరులు గజపతి, శేషాద్రి, యం జాహెదరం, యం టి కప్పస్వామి, బి బాబు, యం యస్ సుందరమూర్తి, యం కుంజురామన్, మహమ్మద్ అలీ ఎ బి పి పద్మనాభన్, యస్ నటరాజన్, ఎ మణుక్షిం, సి రామన్, యస్ రామలింగం, కె రామస్వామి, ఎ రామకృష్ణ, ఎ ఆర్ గోవిందన్, యం పెరుమాళ్, యస్ వెంకట్రావు, డి శ్రీనివాస్, యం చక్రవర్తి తలా అర్ధరూపాయి ఇవ్వగా కె గణేశ్ పాటలు ఇచ్చారు ఈ మొత్తం 10 25

శేషరపు బాలసుబ్రహ్మణ్యం మండపేట	1 02
ఎడగుండ్ల గోపాల కృష్ణమూర్తి హైదరాబాదు	1-00
శ్రీమతి దొడ్డపల లక్ష్మీనరసమ్మ మంగళగిరి	5-00
మూపల రామతులశమ్మ గుంటూరు	4-00
డి చేరీ పగోజిని మంగళగిరి	2-00
జి బి జి కృష్ణ మద్రాసు	1-00
కోడూరు వెంకారెడ్డి సింగపేట, నెల్లూరుజిల్లా	25-00
కొర్లగుంట రమణయ్య నెలూరు	16 00
సి అన్నపూర్ణయ్య అమృతాంజనం—న్యూఢిల్లీ	12-00
పలకూర్ కన్నయప్పముదిలియార్ పాపానాయుడుపేట	10 00
యం వెంకటేశ్వరగుప్త, పాపానాయుడుపేట	2-00
గొపె మలయ్య, పెనుగంచిప్రోలు	11-00
పాలకొలను వెంకటసుబ్బారెడ్డి అక్కలరెడ్డిపల్లె	10-00
డి రామసుబ్బారెడ్డి, బలపనూరు	10-00
రంగాపురం స్వామి చారి, నందికొట్కూరు	10-00
జంపన వెంకటపతిరాజు పెంటపాడు	5 00
దేవర్లపలి రామ అప్పయ్య విజయవాడ	5 00
పల్లా వెంకటశాస్త్రి	5-00
కొమ్మెన బోగిరాజు అండ్ కొమ్మెన పత్తివారి యాణాలిలూరు	5 00
పి మల్లికార్జునప్ప, పత్తికొండ	5-00
యం రామలింగప్ప, పత్తికొండ	5-00
టి రాధాకృష్ణయ్య	
సి టి యం పోస్టు	5-00
వంగలూరి మాణిక్యాలరావు ఏలూరు	1-00
తూములూంట్ల పున్నయ్య రేపల్లె	1-00
కాయింపు నాగేశ్వరరావు నందమూరి	1-00
కె సి మునిరెడ్డి బోడితిప్పనపాడు	1-00
యస్ తిమ్మేశ్వర రెడ్డి బోడితిప్పనపాడు	1-00
బి మల్లికార్జునయ్య జమ్ములమడుగు	1-00
శ్రీమతి గుద్దిగిరి రంగమ్మ అనంతపురం	1-00
గాజుల గోవిందప్ప అనంతపురం	1-00
యల్ నాగేంద్రరావు సుతి	1-00
శ్రీమతి యం తులసీబాయి కర్నూలు	1-00
జి వెంకటేశం కనకమ్మసత్రం	1-00
జి శంకరయ్య నిటూరు	1-00
జి సి గోవిందప్ప తాడిపత్రి	1-00
వేముని జయరామయ్య చీమకుర్తి	1-00
మోటమాని లక్ష్మణస్వామి భీమవరం	5-00
జేల అప్పారావు భీమవరం	1-16
బొండాడ రామమోహనరావు భీమవరం	5-00
మనగాల వెంకట్రావు రాజమండ్రి	11-00
గ్రంధి సూర్యనారాయణ మండపేట	1-00
జేవని శోభేశ్వరరావు భీమవరం	1--16
బి ధనంజయరావు గుంటూరు	5-00
నేటి మొత్తం రు	1531-31
పాత మొత్తం	6934-12
వెరసి	8465-43

★

విరాళాలను "ఆంధ్రపత్రిక," 6-7 తంబుచెట్టివీధి, జార్జిటవున్, మద్రాసు-1 కి పంపాలి

ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గం

విజయవాడ, జూలై 19 వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభకు పార్టీ పెంటుకు తన అభ్యర్థులను నిర్ణయించడానికి వచ్చే శాసనసభలో చర్చకు రానున్న బిల్లుల పరిశీలనకు గాను ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ ఆగస్టు రెండవ ఆదివ ఇక్కడ సమావేశం కావలదని నేడు ప్రకటించారు.

పాశ్చాత్య విదేశాంగ మంత్రుల సమావేశం

పారిస్, జులై 19 బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల విదేశాంగ మంత్రుల సమావేశం ఆగస్టు 5, 6, 7 తేదీలలో ఇక్కడ జరుగుతుంది అంతర్జాతీయ పరిస్థితి యావత్తూ వీరు చర్చిస్తారు

ఏజెంట్లు కావలెను
అన్నిరకములైన వ్యాపారములకు అనువగు మిక్కిలి అందమైన 1962 ఫోటో క్యాలెండర్లకు కావలెను వివరములకు వ్రాయండి
Sri Ambal Off et Printers
Post Box No 85 Sivakasi



గుంపులోని ప్రత్యేకత —
మీ పాదరక్షల మెరుగువల్లనే

మీ పాదరక్షమీద ఇతరుల దృష్టి పడుతుంది రోజంతా వాటిని మెరిసేలాగు ఉంచండి అందుకు వాడకండి
చెరీ బ్లాసమ్—విశిష్టమైన మెరుగును మంచంగాను త్వరితంగాను ఇచ్చే పాలిష్
నలుపు డార్క్‌బ్రౌన్ లైట్ బ్రౌన్ రంగులలో దొరకును



హామీని పెరుగులు

జాబూవారి పాదరక్షలు

అల్లాంటెన్ (ఈస్ట్) లిమిటెడ్
(ఇంగ్లండులో పాపులరయినవి)

JWTCB 3177

ఉబ్బసమునకు సాటిలేని మందులు కనిపెట్టి అసమానఖ్యాతి గడించిన పుణ్యదంపతులు

శ్రీ చన్నా వీరాజు (SE)
కల్పతరు ఫార్మశీ వ్యవస్థాపకులు

శ్రీ చన్నా వీరాజుగారి సతీమణి
శ్రీమతి చన్నా శేషారత్నం

వక్కి వరాహ నరసింహమూర్తిగారు, ఉలమంచిలినుండి యిట్లు వ్రాయుచున్నారు "నేను 20 సంవత్సరములనుండి బాధపడుచున్న పురాణ (Asthma Chronic Patient) రోగిని అయి లేవలేని స్థితిలో ఉండి మీ మందులు వాడగా చాలా బాగా పనిచేసినవి ఇపుడు లేచి తిరిగి నా పనులు చక్కగా నెరవేర్చుకొనుచున్నాను" ఈ మందులు కనిపెట్టిన పుణ్యాత్ములకు సర్వదా నమస్కరించుచున్నాను

C R Chakrapani, Personal Assistant to the Senior Officers in the Commerce & Industry Ministry — New Delhi వారు యిలా వ్రాయుచున్నారు "నా కుమారుని వయస్సు 12 సంవత్సరములు 6 సంవత్సరములనుండి ఉబ్బసమువల్ల బాధపడుచూ, ఏ వైద్యమువల్లను ఫలితము గానక చివరకు మీ మందులు వాడి బాగనుండి విముక్తుడై సుఖించుచున్నాడు మిమ్మల్నను భగవంతుడు రక్షించుగాక"

డాక్టరు T Ramaiah M B B S, పాకాలనుండి యిలా వ్రాయుచున్నారు "మీ మందులు యితరులకు, నా కుమారునికి కూడా వాడితిని బాగా పని చేసినవి తిరిగి పంపండి"

ఈ మోస్తరుగా అయాచితముగా దేశము నలుమూలలు నుండియూ ప్రతి దినము వచ్చు యోగ్యతా పత్రములు మా ఆఫీసుయందు ఎవరైనను చూడవచ్చును

ఉబ్బసము ఎన్నాళ్లనుండి ఉన్ననూ, ఏస్థితిలో ఉన్ననూ, ఎన్నో ఇంజెక్షనులు మందులు వాడి నిరాశ చెందినవారు సహితము, మా మందులువాడి అమిత ఆనందసుఖములను పొందుచున్నారు

ఉబ్బసము కుదుర్చుటలో ప్రపంచములో

కల్పతరు ఫార్మశీ (Regd)
పప్పుల వీధి - రాజమండ్రి

—SWASTIK

'అనాసిన్'
అందలి నాలుగు ఔషధములతో
నొప్పి నివారణకు
చాలా మేలైనది

1 అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును
అనాసిన్ వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో తల నొప్పి, జలుబులు, జ్వరము, పళ్లు నొప్పి ఒళ్లు నొప్పులను అతి వేగముగాను పూర్తిగాను నివారించును

2 అనాసిన్ వరముల బోల్లను శమనపరచును
అనాసిన్ వరముల దిగువను దాలాగుణవంతంగా వర్తలించి మీకు హాయిగా విశ్రాంతి నిచ్చును

3 అనాసిన్ నీరసమును పోగొట్టును.
అనాసిన్ నొప్పి అనంతరం తత్ఫలముగా వంటనిచ్చు నీరసమును పోగొట్టును

4 అనాసిన్ జ్వరమును తగ్గించును
అనాసిన్ మాత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది

ఆరోగ్యకరంగా పీలు చేయుటకు వట్టి సెలోఫేన్ ప్యాకెట్‌లో అమ్మబడును

2 మాత్రలు
13 నయా పైసా మాత్రమే

Registered User GEOFFREY MANNERS & CO LIMITED

2.44-TEL.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ ఆషాఢ శు॥ అష్టమి 1961 సం॥ జూలై 21 శుక్రవారం శు॥ అష్టమి. సా 4-56 చిత్త వ 8-33॥ వర్జ్యం వ 2-20 అ 3-59 కు

శు॥ నవమి జూలై 22 శనివారం శు॥ నవమి సా 4-45॥ స్వాతి వ 9-20॥ వర్జ్యం వ 2-56 అ 4-32 కు

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచరించిన
సకలకార్యప్రసిద్ధము తన మనంబున గల
కొలదుల పని పేయుటకై
సకలయుక్తులు సకలదర్శకవరులు కెల్లన్
(సుభాషితము)

శ్రీప్లవనామ సం॥ ఆషాఢ శు॥ అష్టమి
శుక్రవారము

ఉపముఖ్యమంత్రి భావాలు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఐదు సంవత్సరాలు దాటిపోతున్న ఈ సమయంలో ప్రస్తుత మంత్రి వర్గంలో ఉపముఖ్యమంత్రి, తెలంగాణా నాయకులలో ఒకరు అయిన శ్రీ కె. వి. రంగారెడ్డి, విశాలరాష్ట్రావతరణకు ముందు కుదిరిన "పెద్దమనుష్యుల ఒప్పందం" విషయమై మాట్లాడడం ఉచితంగానూ వుంది, అనుచితంగానూ వుంది. ఇందులో ఉచితంగా వున్నదేమిటంటే తెలంగాణా నాయకులు కొందరిలో ఈ ఒప్పందాన్ని గూర్చి ఎటువంటి భావాలు వున్నాయో తెలుసుకోడానికి ఇందువల్ల సాధ్యపడుతున్నది, అనుచితంగా వున్నదేమిటంటే ఈ విషయమై మంత్రిమండలి సమావేశాలలో చర్చలు సమాలోచనలు మొదలైనవి ఏవీ లేకుండానే బహిరంగంగా ఈవిధమైన ప్రకటనలు చేయడానికి పూనుకోవడం, అయితే ఆంధ్రప్రదేశ్ అవతరిస్తున్న రోజులో తెలంగాణాను ఆంధ్రలో విలీనం చేయడానికి తోడ్పడిన వారిలో "తాము" కూడా ఒకరుగా శ్రీ రెడ్డి భావిస్తున్నారిదువల్ల, ఈ "పెద్దమనుష్యుల ఒప్పందం" సరిగా అమలు జరిగేట్లు చూడవలసిన బాధ్యత అంతా "తమ" మీదేవున్నదని వారు అనుకుంటున్నారిదువల్ల ముందు ఈ విషయమై ముఖ్యమంత్రి మొదలైన తమ సహచరులతో మాట్లాడకుండానే ఆయన ఈ ప్రకటన చేశారని అనుకోవలసి వస్తున్నది

ఇంతకీ ఈ ఒప్పందం విషయంలో శ్రీ రంగారెడ్డి చేస్తున్న ఫిర్యాదులు (1) పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారం తెలంగాణావారికి ప్రభుత్వ శాఖల్లో ప్రధానమైన హోం, రెవిన్యూ, ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్యశాఖలలో రెండు శాఖలను ఇవ్వవలసి వుంది ముఖ్యమంత్రిఇప్పుడు ఒక రెవిన్యూ శాఖను మాత్రమే తెలంగాణా వారిచేతుల్లో వుంచారు. (2) ఈ ఒప్పందం ఐదేళ్లు కాగానే తీరిపోతుందన్న అభిప్రాయం ఒకటి తెలంగాణావారిలో వుంది వారి అభిప్రాయం శ్రీ రెడ్డికి నచ్చడంలేదు. అందుచేత వారిమీద కూడా శ్రీ రెడ్డికి ఫిర్యాదు వున్నట్లున్నది. అంటే ఈ ఫిర్యాదులలో ఒకటి ముఖ్యమంత్రి శాఖలు విభజించడాన్ని గురించినదీ, రెండోది ప్రజలు ఆ ఒప్పందంపై పెట్టుకొన్న అభిప్రాయానికి చెందినది అయితే ఇందులో మొదటి ఫిర్యాదులో పెద్ద పసేమీ లేదు. నిన్న మొన్నటి వరకు హోం శాఖ కూడా తెలంగాణా వారైన శ్రీ మందుముల నరసింగారావు చేతుల్లోనే వుంది ఈ మధ్యనే దానిని ముఖ్యమంత్రి పుచ్చుకున్నారు అందుకు బదులు ఇంకో ముఖ్యమైన శాఖను (పురపాలక సంఘాలు మొదలైన వాటికి సంబంధించినది) వారికి అప్పగించారు అంతేగాక సాంఘిక సంక్షేమం, లఘుపరిశ్రమలు మొదలైన కొన్ని ప్రధానమైన శాఖలు కూడా తెలంగాణా వారి చేతుల్లోనే వున్నాయి ప్రణాళికా పద్ధతి అభివృద్ధిలో ఈ సాంఘిక సంక్షేమం, లఘుపరిశ్రమలు ఎంత ప్రధానమైనవో చెప్పవలసినపనిలేదు అదీగాక పరిపాలనా సౌలభ్యం కోసం శాఖల విభజన జరుగుతూ వుంటుంది ఇందులో ఏశాఖ ఎవరిచేతుల్లో వున్నా ప్రాంతీయ దృష్టితో వ్యవహరించడం కూడదు కదా? తెలంగాణా వారిచేతుల్లో ఒక శాఖ వున్నంత మాత్రాన తెలంగాణాకు ఏదో ఒరిగిపడుతుందని, లేకపోతే, లేదనీ అనుకొనడమే శుద్ధ పొరపాటు. ప్రభుత్వం అన్నది రాష్ట్రం అంతకుసంబంధించింది. అందులో ప్రత్యేక విభాగాలు అంటూ ఏమీ వుండవు

అట్లాగాక ఆయా ముఖ్యమైన శాఖలను తెలంగాణావారు కాని వారు తమచేతుల్లో వుంచుకొని తెలంగాణా అభివృద్ధికి ఏవిధంగానూ ప్రయత్నంచేయడం లేదనిఎవరైనా అనేపక్షంలో అది పెద్ద ఫిర్యాదే అటువంటి ఫిర్యాదును శ్రీ రంగారెడ్డిగారు చేయడంలేదు, తెలంగాణా వెనుకబడివున్న ప్రాంతం గనుక దాని అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత శ్రద్ధవహించి పనిచేస్తూనేవుంది ప్రణాళిక ఖర్చులలో తెలంగాణా ఖర్చులను వేరేచూపడం జరుగుతూనే వున్నది. సాధించిన అభివృద్ధి వివరాలు కూడా వేరుగా చూపిస్తూనే వున్నారు అక్కడ ఎవ్వరు ఫిర్యాదు చేయడం లేదు. ఆ ఫిర్యాదు అంతా అల్పమైన ప్రభుత్వశాఖల విభజనదగ్గరే వస్తున్నది అసలు ఇప్పుడు తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అన్న విభేదాలు వుండటమే తప్పు ఇది అంతా ఒక్కటే రాష్ట్రం రాష్ట్రంలో ప్రాంతీయ దురభిమానాలను పట్టుకొని కొందరు వేలాడుతున్నారంటే అది రాష్ట్ర ఐక్యమత్యానికేగాక, భారతదేశ ఐక్యమత్యానికి కూడా భంగకరం

మొదట ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పుడు ఐదు సంవత్సరాలవరకు అమలులో వుండాలి అనుకున్నారు సర్కార్లు, రాయలసీమవారేగాక, తెలంగాణావారు కూడా అట్లాగే అనుకున్నట్లు శ్రీ రంగారెడ్డి మాటలవల్లనే వ్యక్తం అవుతున్నది ఇప్పుడు శ్రీ రంగారెడ్డి ఆ ఒప్పందాన్ని గురించి అట్లా అనుకొనడం పొరపాటు అంటున్నారు ఒక్క ముల్కీ నిబంధనలు మాత్రమే ఐదు సంవత్సరాలలో పోతాయిగాని తక్కిన ఏర్పాట్లు అన్నీ అట్లాగే వుంటాయని, ఈ పెద్దమనుష్యుల ఒప్పందం శాశ్వతంగా వుండేదేనని అంటున్నారు శ్రీ రెడ్డి ఈ అభిప్రాయాన్ని తెలంగాణా ప్రజలు ఎంతవరకు ఆమోదిస్తున్నారో తెలియదు. ఈ భేదభావాలను ప్రజలు మరచిపోదామన్నా, ఈ లాంటి ప్రముఖులు మరిచి పోనిచ్చేట్లుగా లేరు ఈ భేదభావాలు జాతీయ ఏకీకరణకు ఎంతవరకు దోహదాన్ని చేకూర్చగలవో కాంగ్రెసు ప్రముఖులు శ్రద్ధగా పరిశీలించవలసి వున్నది రాష్ట్ర, మత, భాషాదురభిమానాలను వదులుకొని జాతీయమైనఐక్యమత్యాన్ని సాధించుకోవలసి వున్న ఈ తరుణంలో ప్రాంతీయ దురభిమానాలను పట్టుకొని రాజకీయ లబ్ధాలను సాధించ దలుస్తున్నవారు మనకు కన్పిస్తూవుండడమే శోచనీయం

హైదరాబాదులో ★ సహకార నూలుమిల్లు

[ఒక విలేఖరి]

హుసేన్‌సాగర్‌కు తూర్పుగా 10 ఎకరాల ప్రదేశంలో రు 50 లక్షలు పెట్టుబడికి అధికారం గల సహకార నూలుమిల్లు ఉంది 12 000 కదురుల్లు గల నెలకు 400 పౌనుల గల 500 బేల్సు ఉత్పత్తి చేసే యీ మిలుకు దేశంలోని యితర మిల్లులకు పరిగాక ఒక విశిష్టమైన చరిత్ర ఉంది

అసలు హైదరాబాద్‌లో నూలుమిల్లును నెలకొల్పాలనే భావం ఎలా వచ్చిందనేది ఆ చరిత్రలో ఉంటుంది

1952 ఫిబ్రవరి 22 న జరిగిన స్టేట్ చేనేత సలహాబోర్డు ద్వితీయ ప్రణాళికా కాలంలో హైదరాబాద్ రాష్ట్రంలో ఒక సహకార నూలుమిల్లును నెలకొల్పాలని సిఫారసు చేసింది హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సహకార సంఘం దీనిని చేపట్టింది 1955 సెప్టెంబరు నెలలో సంఘ వార్షికసభ్య సమావేశం హైదరాబాద్ రాష్ట్రంలో సహకార నూలుమిలును నెలకొల్పడానికి అనుకూలంగా ఒక తీర్మానాన్ని ఆమోదించినది 1956 మే 1 న ఆ సంఘ డైరెక్టర్ల బోర్డు సహకార నూలుమిల్లును నెలకొల్పాలని తీర్మానించింది.

ఈ విషయమై యిలా ప్రయత్నాలు జరుగుతుండగా 1954 లోనే ఆర్థిక చిక్కులకు లోనయి మూతబడిన 10 960 కదురుల్లు, 241 మగ్గాలు గల హైదరాబాద్ (దక్కన్) స్పిన్నింగ్ మరియు వీవింగ్ కంపెనీ 1956 జూలై 22 న వేలానికి వచ్చింది ఈ స్వర్ణావకాశాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జారవిడువలేదు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడంలో ఆయన ఎన్ని యిబ్బందులనైనా ఎదుర్కొన్నారు

రాష్ట్ర చేనేత సలహా సంఘం యీ ప్రతిపాదనను ఆమోదించినదీ అప్పటికి సలహా సంఘం అధ్యక్షుడుగా ఉన్న శ్రీ వి బి రాజు పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ కె వి విద్యాసాగర్, హైదరాబాద్ చేనేత కార్మికుల సహకార సంఘాధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అప్పటి అర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌ను కలుసుకొన్నారు ఆయన యీ ప్రతిపాదనను ఆమోదించారు

నిపుణులు యీ మిల్లు ఖరీదు రు 75 నుండి 8 15 లక్షల మధ్య నిర్ణయించారు హైదరాబాదు చేనేత పనివారి కేంద్ర సహకారసంఘవ్యాపారోపసంఘం రు 8లక్షలకు యీ మిల్లును కొనాలనే ప్రతిపాదనను 1956 జూలై 31 వ తేదీన సమావేశము ఆమోదించడము జరిగింది ఈ సమయంలో శ్రీ వినాయకరావు విద్యాలంకార్ స్థానిక ప్రజలకు యీ మిల్లు ప్రాధాన్యం, చేనేత కార్మికులకు దీనివలన కలిగే ప్రయోజనాలను గురించి హైదరాబాద్ చేనేత కార్మికుల సహకార సంఘానికే దాన్ని విక్రయించాలని లిఖితపూర్వకంగా తెలిపారు. అంటుపై 1956 ఆగస్టు 14 వ తేదీన రు. 7 5 లక్షలకు కొనడంతో మిల్లు సంఘపరమైనది

డిప్యూటీ సెక్రటరీ కమిషనర్ శ్రీ ఎ పి చౌదరి వాయకత్వాన టెక్స్‌టైల్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులు పూర్తి దర్యాప్తు జరిపి సమగ్రమైన నివేదికను సమర్పించారు మరి ఇతర యంత్ర పరికరాలు క్రమబద్ధం చేయబడేముందు మధ్య రకం నూలును వడికే రింగ్ ప్రేములను తెప్పించడానికి వెంటనే ఆర్డర్లు యివ్వాలనేది ఆ సిఫారసులలో ఒకటి

ఆ తరువాత ప్రయత్నం అవసరమైన డబ్బును సమకూర్చుకోవడానికి జరిగింది. రాగల ప్రయోజనాలను గురించి చేనేత కార్మికులకు చెప్పాలి. ద్వితీయ ప్రణాళిక కాలంలో ఉద్దేశించిన సహకార నూలుమిల్లును నెలకొల్పవలసిన అవశ్యకతను కూడ నచ్చచెప్పాలి ఇది గురుతరమైన బాధ్యత వస్త్రగూపేణా గాని దనరూపేణా గాని వాటా మూలధనానికి ఉదారంగా తమ వంతులు యిచ్చేటట్లు అనేక ప్రాథమిక చేనేత కార్మిక సహకార సంఘాలకు నచ్చజెప్పవలసి వచ్చింది దీనికిగాను అధ్యక్షుడు, సంస్థ పాల శ్రమ పడవలసి వచ్చింది ఈ సంకల్పాన్ని ఆమోదిస్తూ వాటా ధనానికి డబ్బును కేటాయింపు తీర్మానాలు చేయవలసిందిగా అధ్యక్షుడు చేనేత సహకార కార్మిక సంఘాలకు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు ప్రాథమిక చేనేత కార్మికుల సహకార పరిషంలోని క్రింది 100 మందికి రు 1000 చొప్పున పెట్టుబడిని 1956 ఆగస్టు 22 న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశం నిర్ణయించినది అందులో సగం మొత్తాన్ని ముందుగా చెల్లించాలనీ, మిగిలినదాన్ని ఆ తరువాత యివ్వాలనీ కూడా నిర్ణయించబడింది

ఆ తరువాత యీ మిల్లును ప్రాప్తించిన్నవారి సమావేశం 1956 అక్టోబరు 23 శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతతో జరిగింది చేనేత కార్మిక సహకార సంఘాల ప్రతినిధులు 45 గురు సమావేశానికి హాజరైనారు సంఘాల మండి రు 370000 వసూలయినది

పెట్టుబడి ధనీకరణలోని మరో అంశం గర్హనీయమైనది అఖిలభారత చేనేతబోర్డు సిఫార్సులపై సహకార నూలు మిల్లును నెలకొల్పడంలో కొన్ని మార్తాలను భారత ప్రభుత్వం ఆమోదించినది

అందులో ఒక మాత్రం సహకారమిల్లు వాటాధనంలో రు 10 లక్షలకు మించకుండా చెల్లించబడిన పెట్టుబడి ధనంలో 51 శాతం వరకూ వాటాను కలిగి ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఋణరీ యివ్వడానికి భారత ప్రభుత్వం సమ్మతించి ఉండటం ఈ పథకం మండి పూర్తిగా లాభపడటం జరిగింది రాష్ట్రప్రభుత్వం యీ విషయమై కేంద్రం మండి రు 10 లక్షలు ఋణం తీసుకొన్నది తమ బడ్జెట్ మండి రు. 2 3 లక్షల్ని కేటాయించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం యీ పనికై మొత్తం రు 12 3 లక్షల్ని చివరకు పెట్టుబడి పెట్టింది

ఈ వాటా ధనంలో భాగస్వాము లయిన ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘం అతో ఒక సహకార సంఘం ఏర్పడి ది నేత సహకార నూలుమిలు అనే పేరుతో హైదరాబాదు సహకార సంఘాల చట్టం క్రింద 1957 అక్టోబరు 14 న రిజిష్టరు చేయబడింది దీనికి అవసరమైన బైలాస్ కూడా రూపొందించబడినవి ప్రభుత్వం మొదట రెండేళ్లకాలానికి డైరెక్టర్ల బోర్డును నామినేట్‌చేసి ఆ తరువాత వారి పదవీ కాలాన్ని పొడిగించింది

డైరెక్టర్ల బోర్డు ప్రథమ సమావేశం 1958 మార్చి 3 వ తేదీన జరిగింది ఈ మిల్లు యాజమాన్యం హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సహకార సంఘం మండి స్వాధీనపరచుకోబడింది

పాత మిలు మిశ్రితమైనది కొత్తది నూలుమిల్లు అందువలన ఋణమగ్గాల వంటి కొంత యంత్రాగారం ఉపయోగంలేకుండా పోయింది ఖర్చేగాక కొన్ని పాతరింగ్ ఫ్రేంలు, నర్వీసు చేయించడానికి వీలుగాని యితర పరికరాలు కొన్ని తొలగించవలసి ఉన్నది అదనంగా ఉన్న యీ యంత్ర పరికరాల విక్రయం వలన రు 3,70,365 వచ్చింది ఇంకా 45 కార్డులు, 5 స్లబ్బింగులు, 10 మధ్యఫ్రేంలు, 21 విద్యుత్తుతో నడిచేరీల్సు, 20 చేతితో నడపబడే రీల్సు, 2 బండింగ్ ప్రెస్, విల్లో మిషన్ త్రెడ్ ఎక్స్‌ట్రాక్టర్, రోలింగ్ ఎండ్ హోపెనర్, వర్క్‌షాపులకు కావలసిన పూర్తి పనిముట్లు మిల్లులో మిగిలి ఉన్నవి

కొత్తమిల్లు అవసరాలకు అనుగుణంగా భవనాల్ని కొంతవరకూ పునర్నిర్మించడం పాల అవసరంగా కనబడింది. అందువలన భవనాలలోని కొన్ని భాగాలు కూల్చబడినవి మిలుకు అవసరంలేని కలప జీలక్ రేకులు రాయి పైపులు, ఇనుపకడ్డీలు, మున్నగు హెచ్చిని విక్రయించడం వలన మొత్తం రు 1,25,419 సమకూరింది

ఇనిగాకి మిలుకు వెంటనే అవసరంలేని అనేక గిడ్డంగులను భారత ప్రభుత్వ అహార శాఖకు అద్దెకు యివ్వడం జరిగింది వాటిలో ఆహారధాన్యాలు నిల్వ చేయబడినవి ఈ ఏర్పాటుద్వారా 1961 మార్చి మాసాంతం వరకూ రు 62016 అభించినది

కొన్ని ఫ్యాక్టరీ భవనాల నిర్మాణం పాత యంత్ర పరికరాల విక్రయం కొత్త యంత్ర పరికరాల్ని అమర్చడంలాంటి కార్యక్రమంలో డైరెక్టర్లు నిర్వహణ నీబ్బంది పూర్తిగా నిమగ్నమైనారు ఫ్యాక్టరీ ఆవరణ 10 ఎకరాల వరకూ ఉంది అందులోనే వర్క్‌షాపులు కార్యాలయాలు, క్వార్టర్సు ఉన్నవి ఫ్యాక్టరీ భవనంలోని అధికభాగాన్ని విడిచి 16 000 కదురు తోల్లూరూం, కార్డులు అమర్చడానికి అవసరమైన భవనాలు నిర్మించబడు తున్నవి మిగిలిన భవనాల్ని విస్తరణ అవసరమైనప్పుడు పునర్నిర్మించవలసి వస్తుంది. ఇవి పునర్నిర్మించబడితే 30,000 కదురుల్లకు స్థలం ఉంటుంది

బొంబాయికి చెందిన మెసర్సు కె ఆర్ ఇరాని అండ్ కంపెనీవారు భవన పునర్నిర్మాణ కార్యక్రమానికి కావలసిన నమూనాలను నరఫరా చేశారు ఉక్కు నిర్మాణాలకు సంబంధించిన అంశాల్ని బొంబాయిలోని ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్‌వారు రూపొందించి సరఫరా చేశారు ఆధునిక ఫ్యాక్టరీ పరిస్థితులకు అనుగుణంగా రు 7 లక్షల ఖర్చుతో కొత్త భవనాలు రూపొందినవి

ఫ్యాక్టరీలో కల్పించబడిన వివిధ సౌకర్యాలు శేషం కార్మికుల ఆరోగ్యానికి దోహదం చేయడమే గాక ఉత్పత్తి శక్తిని అధికం చేయడానికి కూడ తోడ్పడును వివిధ విభాగాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే కార్యక్రమాన్ని క్రమపరచడానికై మిల్లు ఆవరణలో ఒక సబ్ స్టేషన్ కూడా పని చేస్తున్నది

మెసర్స్ ఓల్డాస్ లిమిటెడ్ వారి ద్వారా రు 4 10 100 ఖరీదుచేసే అత్యంత ఆధునాతనమైన రీటర్స్‌బోల్రూమ్ యంత్రాంగం ఎట్టర్లాండ్ నుండి దిగుమతి చేసుకోబడింది ఈ యంత్రాగారంలోని ప్రత్యేక ఆటోమిక్చర్ దీనికి ఒక్కదానికే రు 41,000 ఖర్చవుతుంది మన దేశంలో ప్రతిలో సాధారణంగా కల్తీ ఉంటుంది గనుక ముతక, మధ్యరకం నూలు వడకడానికిగాను వివిధ రకాల ప్రత్తిని ఒకేవిధంగా రూపొందేటట్లు కలపాలి ఇందుకు ఆటోమిక్చర్ ఉపయోగిస్తుంది

కార్డుఅన్నీ చాలవరకూ మంచి స్థితిలో ఉండటంవలన మొత్తం 45 కార్డులనూ ఉపయోగించడం జరుగుతున్నది అయితే వాటిని ఓవరాల్ చేయించి స్వీట్జర్లాండు నుండి దిగుమతి చేసుకొన్న కార్డు విస్తరంతో తిరిగి కప్పడం జరిగింది

12,000 కదురు గల యీ మిల్లు నెలకు 400 పౌనుల బేల్సు 500 లను ఉత్పత్తి చేయగల శక్తిని కలిగివున్నది నెలకు 26 పని దినాలలో రోజుకు 2 షిఫ్టుల్లో పని చేయడం ద్వారా యీ ఉత్పత్తి సాధించబడుతుంది ఏటా 6,000 బేల్సు ఉత్పత్తి అవుతాయి దీనికి రు 50 00 000 వ్యాపారం జరుగుతుందని భావించబడుతున్నది

12,000 కదురు గల నూలు మిల్లును నెలకొల్పాలంటే సాధారణంగా రు 45 నుండి 50 లక్షల వరకూ అవసరం అందువలన మిల్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్పిన్నింగ్ మిల్స్ కార్పొరేషన్ నుండి రు 10 లక్షలు అప్పు తీసుకోవడం జరిగింది హైదరాబాద్ స్టేట్ బ్యాంకి నుండి మరోసారి రు 10 లక్షల్ని తీసుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి

ఈ మిల్లు ఎర్పాటులో తెలంగాణా చేనేతకార్మికుల చిరకాల వాంఛ నెరవేరింది చేనేతవారి ఐశ్వర్యాభివృద్ధికి యిది ఎంతో దోహదం చేస్తుంది తమ సంస్కృతి ప్రయోజనాలకు నెలకొల్పబడిన యిలాంటి ఆధునిక మిలుమిల్లుకు నేత కార్మికులు గర్విస్తారనడంలో సందేహంలేదు

మొదట ఎస్ బి బి.యస్. లో పున్న

లేఖలు

మెడికల్ కోర్సుల ప్రవేశం

ఆర్యా, మెడికల్ కాలేజీ సీట్లను సరించి ఈ సంవత్సరము కొన్ని మార్పులు కల్పించారు అని ఎంతో సమంజసమైనవి అందుకుగాను ఈ మార్పులు కల్పించిన వారిని అభినందించవలసినదే పీ యం. సీ లో గాని ఇంటరు మీడియేటులోగాని అన్ని భాగములు ఒక్కసారిగా ప్యాసు అయిన వారికే ప్రైవేట్సులో సీట్లు యివ్వబడును అని ప్రాస్పెక్టస్‌లో పున్నది కొంత మంది ప్రముఖులు ప్రభుత్వమును కోరగా వేరు వేరుగా ప్యాసు అయినవారు కూడ మెడికల్ కోర్సుకు అర్హులుఅని సవరణ రూపముగా ప్రకటించారు ఈ విషయము ఎంతైన విమర్శింప దగినది

అసలు అన్ని భాగములలోను ఎక్కువ మార్కులు తెచ్చుకొనుట తెలివైన విద్యార్థులకు కూడ కొంతకష్టమే అలా కాకుండా తీరికతో, సావధానముగా ఒక్కొక్క భాగముగా పూర్తి చేసుకొనుటవలన మామూలు విద్యార్థులకు ఎక్కువ మార్కులు తెచ్చుకొనుటకు ఎంతయో అవకాశమున్నది ఇందు మూలముగా సామాన్య విద్యార్థుల మార్కులు తెలివైన విద్యార్థుల మార్కులకంటె ఎక్కువగా వుండుట కూడ నిర్వదును కాబట్టి విడివిడి భాగములను పూర్తిచేసుకున్న విద్యార్థులకే ప్రవేశించుటకు మార్గముకల్గినది ఆతరువాతనే అన్ని భాగములలో ఒక్కమారుగా కృతార్థులయిన విద్యార్థులకు, కొద్దిమార్కుల లేదాతో సీట్లు సంపాదించుకొనలేక పోతున్నారు ఇంతకుపై రెండుతరగతుల విద్యార్థులయందు లేదావిమిటి? తెలివిగల విద్యార్థులు, సామాన్య విద్యార్థులు ఒకటేబాళ్లే

ఇక యింటరుమీడియేటు విద్యార్థుల విషయము మరీ విపాద పూరితము 1958 లో పూర్తి అయిన యింటరు మీడియేటు బాచీలో అన్ని భాగములు ఒక్కసారిగా ప్యాసు అయిన విద్యార్థులకే ఈ రోజులలో సీట్లు దొరకక తికమకలు పడుతుంటే, అటు తర్వాత విడిభాగములతో ప్యాసు అయిన విద్యార్థులు యింకను వారికి పోటీ పడుతున్నారు పసువైద్యమునందు, వ్యవసాయశాస్త్రమునందు, లేక యింకే శృతిలోనైన చదువుచున్న విద్యార్థులు కూడ మెడికల్ కోర్సులో ప్రవేశింప ప్రయత్నించుచున్నారు పీ యు సి లో విడిభాగములతో ప్యాసు కావచ్చును అను సవరణ జారీ చేసినను పరవాలేదు కాని మొదటి ఎస్ బి బి యస్‌లో చాల కొద్దిసీటు వున్నందున యింటరుమీడియేటులో సైన తప్పనిసరిగ అన్ని భాగములు ఒక్కసారిగా ప్యాసు అయి వుండవలసినని ఆంధ్ర మెడల్ కోర్సు కమిటివారు తప్పక గుర్తించవలసిన అర్థించుచున్నాము.

చాల కొద్ది సీట్లకు యింటర్వ్యూలేకుండడము, ఇతర వృత్తులలో చదివిన, చదువుచున్న విద్యార్థులను, విడి భాగములతో యింటరు మీడియేటు ప్యాసు అయిన విద్యార్థులకు మెడికల్ కోర్సుకు అర్హత లేకుండడము, బి యస్ సి గ్రాడ్యుయేటులను ఎన్నుకొనడము అను పద్ధతి ఎంతయోతగినది ఆంధ్ర మెడికల్ కోర్సు ఎన్నికకమిటీవారు ఎ యు సీ ప్యాసు విషయంలో సడలింపు కల్పించి పట్టుటకేని, యింటర్ మీడియేటు అన్ని భాగములు ఒక్కసారిగా ప్యాసు అయి ఉండవలెనను విషయమునందు తప్పని పరిగ ప్రత్యేకత చూపుతూ పై విషయములను దృష్టియందుంచుకొని ఎన్నికగావించి అతి కష్టముతో అన్ని భాగములు ఒక్కమారుగా ప్యాసు అయిన యింటరుమీడియేటు విద్యార్థులకు ప్రవేశమునకు పదవకాశము కల్పింతురని ఆశించుచున్నాము

పీ పద్మ (కొత్తపేట)

* * *

ఎస్ ఎస్ ఎల్ సి లో మార్కులు

ఆర్యా, జూలై 7 వ తేదీనల తమ పత్రికలో శ్రీ ముప్పిరాల వెంకట కృష్ణమూర్తిగారి లేఖను చూశాను హిందీలో 5, 6 మార్కులు వస్తేనే ప్యాసు చేయమని నేను కోరలేదు మిగతా పత్రికలలో మంచి మార్కులు వచ్చి, మొత్తం మార్కులు 250 పైన వచ్చిన వాళ్లను, హిందీలో 1, 2 తక్కువ మార్కులు వచ్చినా, ప్యాసు చేయడం ఉచితంగా ఉంటుందన్నాను మాకేవు సెంటరునుంచి పరీక్షకువెళ్లి, హిందీలో తప్పినవాళ్లు చాలామంది ఉన్నారు. వీరిలో మొత్తం మార్కులు 250 పైన వచ్చి, హిందీలో 0, 1, 5, 6 మార్కులు మాత్రమే వచ్చినవాళ్లున్నారు ఒకతనికి మొత్తం 335 మార్కులు వచ్చి, హిందీలో 5 మార్కులు మాత్రం వచ్చినవి ఇంత తక్కువ మార్కులు రావడం శోచనీయమే కాని దానికి కారణం పరుషు పేపర్లు కఠినంగా దిద్దినందువల్ల నే నని మనవిచేస్తున్నాను. ఈ తప్పవాళ్లలో క్లాసులో బాగా మార్కులు తెచ్చుకుంటూ, ప్రైవేటుగా ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలలో ప్యాస యినవాళ్ళు ఉన్నారు నూటికి ఏభై, అరవై పర్సెంటు వస్తుందనుకున్నవాళ్లకు 25, 30 కంటే ఎక్కువ రాలేదంటే పేపర్ కారణం ఏమిటో! మొత్తం సెంటరులో చాలా అన్యాయం జరిగింది.

కనీసం ఒక ప్రశ్నకు సమాధానం వ్రాసినా 10 మార్కులు వచ్చేవి అని అన్నారు మరి అరు ప్రశ్నలూ బాగా వ్రాసిన వాళ్లకు 30 పైన రాలేదు. అయిదు ప్రశ్నలు వ్రాసిన వాళ్లకు 5, 6 లు వచ్చి తప్పారు. ఉదాహరణకు లేఖ ప్రశ్నకు, అనువాద ప్రశ్నకు లేకుండా మార్కులు ఇవ్వవచ్చును. అవి వ్రాసినవాళ్లకుకూడా 7 మార్కులు రాలేదు ఈ కొరవాలవల్ల పరీక్షా పేపర్లు చాలా కఠినంగా దిద్దారని నేను ఆరోపించాను

కాలేజీలో చదువుకు హిందీ ఆవశ్యకత అంతగా లేనందువలన, దక్షిణాది వాళ్లకు కొంచెం కష్టంగా ఉంటుందనీ, సానుభూతితో పేపర్లను దిద్ది ఉండవలసిందని అన్నాను ఎస్ ఎస్ ఎల్. సి విద్యార్థులు వ్రాసే జవాబులు ప్రవరక్‌ల దృష్టిలో ప్రమాణాన్ని అందుకోలేకపోవడం సానుభూతితో దిద్దినప్పుడే, విద్యార్థులలో మంచి అభిప్రాయం కల్గించినట్లవుతుంది కాని, కఠినంగా దిద్దితే కాదు

కనుక బోర్డువారు మళ్ళీ పరిశీలించి, మొత్తం మార్కులు బాగా (ఉదాహరణకు 250 పైన) వచ్చి, హిందీలో 1, 2 మార్కులు తక్కువ వచ్చిన వాళ్ళను ప్యాసు చేయవలసిందిగా కోరుతున్నాను

(ఢిల్లీ) కె యస్ మూర్తి

* * *

హిందీబోధనకు ప్రత్యవధి

ఆర్యా, హిందీని ఉన్నత పాఠశాలలో నిర్బంధ పాఠ్యాంశంగా బోధిస్తున్నారు కాని ప్రస్తుతం భాషను బోధించుటకు నిర్ణయించిన పీరియడ్లు వారమునకు 2 మాత్రమే అగుటచే ఇటు హిందీ ఉపాధ్యాయులు, అటు విద్యార్థులు అనేక ఇక్కట్లు పడవలసివస్తోంది పాఠ్య పుస్తకంలో పాఠములు హెచ్చుగానుండును ఇతర పుస్తకాలు ఏ స్థాయిలో వుంటున్నాయో, హిందీ పుస్తకాలు కూడా ఆ స్థాయిలోనే వుంటున్నాయి ఇలాంటి పరిస్థితులలో ఇంగ్లీషు బోధనకు వారమునకు 7 పీరియడ్లు నిర్ణయించి హిందీ బోధనకు 2 పీరియడ్లు ప్రత్యేకించుట సమంజసంగా లేదు పశోలములో పాఠములు పూర్తి చేయ వలయునని తొందరలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పవలసి పోతున్నారు విద్యార్థులకు అర్థంకాక పోయినా మరల చెప్పుటకు వీలులేక పోతూంది అందువల్ల పరీక్షలలో హిందీకి నిరయించిన కొలది మార్కులను కూడా విద్యార్థులు సంపాదించలేక పోతున్నారు

కాన ప్రభుత్వంవారు యీ విషయం గురించి కనీసం యీ సంవత్సరంనుండి అయినా హిందీకి వారమునకు 4 పీరియడ్లు కేటాయించి విద్యార్థుల పురోభివృద్ధికి సహాయపడవలసిందిగా అధికారులను కోరుతున్నాను

—నిమ్మల శివానందం (పీరవాసరం).

ఉస్మానియా విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద, జూలై 20.

నిజాం కళాశాలదగ్గర ఇవాళ పోలీసులు సమ్మెచేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేశారు

ఒక సబ్ ఇన్‌స్పెక్టరుతోసహా ముగ్గురు పోలీసులకు దెబ్బలు తగిలాయి ఈ సంఘటనలో పది లేక పన్నెండు మంది విద్యార్థులు గాయపడ్డారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులసమ్మె అయిదవరోజు ఇవాళ నికృష్టతీవ్రము దాల్చింది అనేకచోట దౌర్జన్యదర్శనం, రాళ్లురువ్వటం జరిగినట్లు తెలుస్తున్నది నిన్నటనుండి విశ్వవిద్యాలయం విద్యార్థుల సమ్మెలోచేరిన ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నతపాఠశాలలపై బడి పాఠశాలలను మూసివేయవలసిందిగా బలవంతపెడ్తున్నారు బడికివచ్చే పిల్లలపై రాళ్లు, కర్రలు విసిరివట్లు అబీడ్ రోడ్డులో పికెటింగ్‌లను ఏర్పరచారు పికెటింగ్‌లను పగలగొట్టి బట్టలు తెలిసింది పికెటింగ్‌లను పగలగొట్టిన ప్రార్థులను పోలీసులు అరెస్టుకొని వెళ్ళి తేలికగా లాఠీచార్జీ చేశారు ఈ ఘర్షణలో ముగ

గ్రామాలలో ఐకమత్యానికి శ్రీమన్నారాయణ్ చిట్కా

ఏకగ్రీవంగా నడిచే పంచాయతీలకే భూమిశిస్తులో వాటా ఇవ్వాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19- పంచాయతీరాజ్య పథకము జయప్రదమవ్వాలంటే గ్రామపంచాయతీ పంచాయతీ సమితి, జిల్లాపరిషత్ల చర్చలలో ఏకాభిప్రాయం వుండటం చాల అవసరం అని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీమన్నారాయణ్ చెప్పారు

జూబ్లీహాల్లో సమాజసేవా సంఘం పంచాయతీ రాజ్యమునకు సంబంధించిన రాష్ట్రమంత్రుల సమావేశములో మాట్లాడుతూ "ఈ ఏకీభావమును కొంతవరకు గ్రామాల ప్రజలలో విద్యావ్యాప్తి ద్వారాను శిక్షణద్వారాను పంచాయతీలకు సమితులకు ఏకాభిప్రాయంతో పనిచేసేవారికి ఆర్థిక తిరిగి చెల్లింపులు మంజూరిచేయటం ద్వారాను సాధించవచ్చును" అని శ్రీమన్నారాయణ్ అన్నారు.

శ్రీమన్నారాయణ్ ఇంకా ఇలా చెప్పారు "గ్రామంలోని వివిధవర్గాల మధ్య ఐకమత్యము ఏకీభావము ఆధారముగా పూర్వము మనదేశములో పంచాయతీ వ్యవస్థపనిచేసింది "పంచే పరమేశ్వరా" అనే దానిలోనే అయిగురు కలిసి చెప్పినప్పుడే ప విత్రత వుంటుందనే భావనవుంది. పంచాయతీలు సమితులు, పరిషత్ల చర్చలలో ఏకాభిప్రాయం వున్నప్పుడే పంచాయతీ రాజ్యము జయప్రదమవుతుంది ఈ ఏకీభావమును గ్రామాల ప్రజలలో విద్యావ్యాప్తి, శిక్షణద్వారాను, ఏకీభావముతో పనిచేసేవారికి ఆర్థిక తిరిగి చెల్లింపులు కల్పించి ప్రోత్సహించటం ద్వారాను సాధించవచ్చును పంచాయతీలను (ఎ) ఏకాభిప్రాయంతో పనిచేసేవి (బి) కొంతవరకు ఏకాభిప్రాయంతో వ్యవహరించేవి (సి) కక్షలతో కలుషితమైనవి అనే మూడు తరగతులుగావుండవచ్చును, భూమిశిస్తులో పంచాయతీలకు కేటాయించిన వాటా ఈ తరగతులవారీగా కూడా ఇవ్వవచ్చును ఉదాహరణకు (ఎ) తరగతి పంచాయతీకి గ్రామంలోని భూమిశిస్తులో 50% వాటా (బి) తరగతికి 30% (సి) తరగతికి 16% వాటా ఇవ్వవచ్చును ఇంతేగాక ఎ, బి తరగతి పంచాయతీలకు మాత్రమే భూమిశిస్తు వసూలుచేసే అధికారం ఇవ్వాలి అప్పుడు వానికి కమిషన్ రూపములో అదనపు ఆదాయమును సంపాదించుకునే అవకాశము లభిస్తుంది ఈ సౌకర్యాన్ని (సి) తరగతి పంచాయతీలకు ఇవ్వకూడదు. ఇల్లాంటి చర్యలద్వారా మన భారతదేశములో ఐకమత్య వాతావరణం పెంపొంది పంచాయతీ రాజ్యము బర్తిలే అవకాశమువుంది పంచాయతీ ఎన్నికలకు పార్టీతరపున అభ్యర్థులను నిలబెట్టకుండా ఐకమత్య వాతావరణము ఏర్పడటకు రాజకీయ పక్షాలుగూడా తోడ్పడాలి.

పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్లు పరస్పరవిశ్వాసము, బాధ్యతతో వ్యవహరించుటకు అవకాశాలు కల్పించాలి రాష్ట్రప్రభుత్వము, ఉద్యోగులు గ్రామ సంఘాలను నమ్మి వ్యవహరించకపోతే కాల్పణేనా ఈ ప్రయోగము విఫలమైపోవటం తప్పదు మన ఇరుగు పొరుగున వున్న పాకిస్తాన్, నేపాల్ కూడా పంచాయతీ విధానమును అనుసరిస్తున్నాగ పంచాయతీ రాజ్యమునకు, అధికార దర్పమునకు పాంతిన పుదరదు. పంచాయతీలను కేవలం సలహా సంఘాలుగా మార్చకూడదు పాకిస్తాన్, నేపాల్ పంచాయతీ రాజ్యమును ఏర్పాటు చేయదలచుకుంటే వానికి అవసరమైన అధికారాలను ఇవ్వాలని, జబర్దస్తీ పరిపాలనా వ్యవస్థకు దానిని అధీనముచేసి ప్రాచీన పంచాయతీ రాజ్యప్రతిష్ఠను భస్మం చేయవలదని కోరుతున్నాను"

బేగంపేటలో సచివాలయం

స్వతంత్రపార్టీ అధ్యక్షుని విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19 సచివాలయం నిమిత్తము బేగంపేటలో భవన నిర్మాణమును స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీయస్ జి రంగా విమర్శించారు పొరాగాణ ఎన్నికలు జరుగనున్న సమయంలో కోటి రూపాయలకు మించి ఖర్చు అయ్యేపథకాలను చేబట్టకుండా పత్పంప్రదాయమును సృష్టించటం మంచిదని ఆయన అన్నారు

ఎన్నికలకుముందు- పథకాల నిమిత్తము మంజూరు అయ్యే పెద్ద మొత్తాలలో చాలభాగము అధికార పక్షము వారి ఎన్నికప్రచారమునకు ఖర్చుఅయిన సందర్భాలు వున్నాయనీ, ఇది కంట్రాక్టర్ల ద్వారా పనిజరిగినప్పుడు మరీ ఎక్కువ అని శ్రీయస్ జి రంగా చెప్పారు

ద్వితీయ ప్రణాళికలో ప్రారంభమై అమలు జరుగవలసిన పథకాల విలువ రు 120 కోట్లు వుంటుందనీ, కొత్త పథకాలంటే వానిని అమలు జరపటం అవసరం అని స్వతంత్రపార్టీ అధ్యక్షులు సూచించారు.

వారణాసిలో పాకీవారి సమ్మె

అంటువ్యాధుల ప్రాబల్యం 200 మంది మృతి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వారణాసి, జూలై 19 వారణాసి మునిసిపల్ కార్పొరేషన్లోని తోటి పనివారు గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నందున నగరపరిస్థితి అధోగతిగా ఉంది అన్ని రహదార్లలోనూ కసువు పెద్దపెద్ద కుప్పలుగా పడి ఉంది మురికినుండి వెలువడుతున్న గుర్వాసన నగర జీవితాన్ని దుర్భరం చేస్తున్నది. చేతి పనిపాపలు, స్త్రీలతో సహా దాదాపు 900 మందితోటి పనివారలను 144 వ సెక్షను మల్లంఘించి ప్రార్థనలలో పాల్గొన్నందుకు పోలీసులు అరెస్టు చేశారు సమ్మె సమాప్తమయ్యే సూచన కనిపించటం లేదు తోటి పనివారల నాయకుని ప్రకటన ప్రకారం సమ్మె 22 రోజులు కొనసాగుతుంది ఆదివారం నాడు పని చేసినందుకు రావలసిన బకాయిలు సమ్మెకు ప్రధాన కారణం

ఈ సమ్మెమూలంగా నగరంలో ఉధృతంగా వ్యాపించిన కలరా మసూచి వ్యాధులవలన దాదాపు 200 మందికి పైగా గత 15 రోజులలోనూ మరణించారు నగరాని, పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా అధికారులు సైనిక సాయకులూ చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి ఎడతెగని వానలు ఆరోగ్య పరిస్థితులను మరీ అధ్వాన్నం చేశాయి ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్, అంతరంగిక శాఖ మాజీమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీలు మేయర్ డిప్యూటీ మేయర్లతో కలసి నగరంలోని వివిధప్రాంతాల పరిస్థితులను గమనిస్తున్నారు

144 వ సెక్షను ఉల్లంఘించిన నేరానికి అరెస్టయినతోటి పనివారందరినీ (824 మంది స్త్రీలు, 265 మంది పురుషులు) వారు బేషరతుగా విడుదల చేశారు

కాశ్మీర్ పైకొత్తదాడి జరిగితే భారత్ సహించబోదు

నెహ్రూ హెచ్చరిక: విదేశాలలో అయూబ్ ప్రచారం సిగ్గుచేటు అని విమర్శ

చైనా, పోర్చుగల్‌లతో పాకిస్తాన్ "వింతమైత్రి"పై ప్రధాని ఖండన

శ్రీనగర్, జూలై 12:

కాశ్మీర్‌పై కొత్తదాడులు వేటినీ భారత్ సహించబోదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ హెచ్చరించారు

జాతీయమహాసభ అధ్వర్యాన రెడ్ స్క్వేర్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ పాకిస్తాన్ అమెరికానుంచి అతి భయంకర అధునాతన అస్త్రాలను సమకూర్చుకోవచ్చునని, అమెరికా ఆయుధాలతోకాని, రష్యా అస్త్రాలతోగాని భారత్ సరితూగకపోయినా కాశ్మీర్‌కు కొత్తప్రమాదం ఏర్పడితే సహించడంమటుకు కల్ల అని నొక్కి చెప్పారు

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి ఘులాం మహమ్మద్ ప్రసంగిస్తూ కాశ్మీర్ భారత్ సరసనే నిలచివున్నదనీ, శ్రీ నెహ్రూ నాయకత్వాన భారత సమైక్యతను కాపాడడంలో కాశ్మీరీ తోడ్పడగలదని ప్రకటించేసరికి సభకు వచ్చినవారు మున్నుముట్టేటట్లు హర్షనినాదాలు చేశారు

శ్రీనగర్‌లో ఇంతటి పెద్ద బహిరంగ సభ కనీ వినీ ఎరుగనట్టిదని పరిశీలకులు అంటున్నారు దాదాపు రెండులక్షల మంది సభకు హాజరైనారు అంతమందిలో ఒకతోట కొద్దిమంది దుండగులు అల్లరి చెయ్య ప్రయత్నించారు కాని జన సందోహం పంతోషసంరంభాలు దానిని పాక్కనివ్వలేదు

పాకిస్తాన్ బలప్రయోగకాంక్ష

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా క్రిందిభాగం గా పేర్కొన్నారు

"పాకిస్తాన్ కాశ్మీర్ విషయంలో తన లక్ష్యాలను ఆయుధప్రయోగంతో సాధించాలని అభిలషిస్తున్నది కాని భారత్ మాత్రం పాకిస్తాన్‌తో మైత్రిని కాంక్షిస్తున్నది. అయితే కాశ్మీర్‌ను ఫలహారంగా పళ్లెంలో పెట్టి పాకిస్తానకు అర్పిస్తామని కాదు

"కత్తిని పద్మప్రయోగం వాడిస్తుంటేలేదు పాకిస్తాన్ బెదిరింపులు వివాదాలను పరిష్కరించలేవని మాత్రం గట్టిగా చెప్పగలను

"కాశ్మీరుకు తిండిపదార్థాలుగా సత్యాగ్రహులను పంపిస్తామని కూడా పాకిస్తాన్ బెదిరిస్తూవున్నది సత్యాగ్రహులని పిలుకబడేవారికి వాలిపంతోటోటు యిక్కడివుంది

"కాశ్మీరులో కొంతభాగం పాకిస్తాన్ ఆక్రమణలో వున్నది. అది తిరిగిరావడం భారత్ వాంచితం దానిని తిరిగి స్వాధీనము చేసుకోవందుకు భారత్ బల ప్రయోగానికి దిగదు"

జనవాక్య సేకరణ

జనవాక్య సేకరణగురించి ప్రధాని ప్రస్తావించి కాశ్మీర్‌లో ఈ పరకీ రెండు సాధారణ ఎన్నికలు జరిగినవని, బిలీవంపైన, ఇతర సమస్యలపైన రాజ్యాంగ పరిషత్తు ఈ పరకీ చర్చలు చేసివున్నదని అయన అన్నారు ఇంక ఏమి జనవాక్యం కావాలి? అని ప్రశ్నించారు. కాశ్మీర్ నుంచి పాకిస్తాన్ దళగోవరకు భారత్ నిరీక్షించాలనదని చెప్పారు ఇప్పుడు జనవాక్యసేకరణ అవేదే తమాషా అయిపోయిందని చెబుతూ కాశ్మీర్ ప్రజల జీవితాలతో పాకిస్తాన్ చెలగాట మాడదలచిందా? అని ప్రశ్నించే పరికి జనసందోహం పంతోష సంరంభాలు ప్రకటించింది

పాకిస్తాన్ ఎంతేపటికీ సైనిక మన స్తత్వంతోనే వ్యవహరిస్తున్నదని చెప్పారు భారత్‌లోనూ సైన్యాలూ, సైనికులూ వున్నారుకాని వారు ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోరని వాగ్రుచ్చారు పాకిస్తాన్‌లో ఉత్తరవులు జారీచేసేదే సైన్యమూ, సేనానులూ అని అన్నారు ఆర్థిక దృష్టి లేక సైనిక మన స్తత్వంతో సంచరించడంవల్ల పాకిస్తాన్‌కు కలిగిన చెడుపు ఇంతింతకాదని వాగ్రుచ్చారు కాశ్మీర్ సమస్య అయ్యేది, మరే సమస్య అయ్యేది వారిధోరణివల్ల భారత్ పట్ల విద్వేషంగా ప్రబలిందన్నారు

అయూబ్ నాటకం

బ్రిటన్, అమెరికాల పందర్శన సమయంలో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌చేసిన ప్రకటనలు గురించి ప్రస్తావించి అయన ఆడిందంతా గొప్పనాటకమన్నారు 40, 50 ఏళ్ళ ప్రజాసేవ జీవితంలో తానంతటి అగ్రుతి అభినయం చూసి వుండలేదన్నారు

ఇంకా యిలా ప్రసంగించారు!

"అమెరికా భారత్‌కు ఆర్థికౌన్నత్య దయానికై సహాయం చేసివున్నది

"భారత్‌కు అమెరికా యుద్ధ సామగ్రీమీ యిచ్చివుండలేదు. ఈ ఆర్థిక సహాయానికి భారత్‌పై అయూబ్ ఫిర్యాగు చేశారా!

ఒలింపిక్స్ గోపురాలలోపలా అమెరికాప్రజలకు అయన భారత్‌ను పటిష్టం చెయ్యడం దాని పొరుగుదేశాలకు హానికరమని చెప్పారు

నేపాల్, భూటాన్, సిక్కిం, సింహళీ, బర్మాలకు ఇందువల్ల చేటు రాగలదని పేర్లుపెట్టి చెప్పారు ఈ దేశాలతో భారత్‌కు అత్యుత్తమసంబంధాలు కలవని అయన గ్రహించడం మంచిది

భారత్ ఎల్లప్పుడు వెనుకపడే వుండాలన్నది అయూబ్ ప్రసంగాలలో ధ్వనిస్తున్నది. భారత్ అభ్యుదయం చెందకూడదని ఎప్పుడూ దారిద్ర్యంతోనే క్రుగ్గిపోవాలని విదేశాలలో ఇలా మాట్లాడడం సిగ్గుచేటు

ఆయన కోర్కె ఇలా వున్నా నేనుమాత్రం పాకిస్తాన్ అభ్యుదయ పథంలో పరుగులిడాలని వాంఛిస్తున్నానని తిరిగి ప్రకటించదలచాను.

పాకిస్తాన్‌కు సైనిక సహాయం చెయ్యడాన్ని నేను విమర్శించి వున్నాను అది కూడ చెబ్బ అని అవడానికి పాకిస్తాన్ మాటలే చాలు తాము తెచ్చుకొన్న ఆయుధాలను భారత్ పై ప్రయోగించేందుకు ఎవరి అనుమతీ తమకక్కరలేదని పాకిస్తాన్ స్పష్టంగా ప్రకటించి వున్నది మా నిరసనలు మెత్తగా వున్నవి

పాకిస్తాన్ ఆర్థికాభ్యుదయాన్ని చంపుకొని సైనికంగా పటిష్టం కావడం దురదృష్టకరం.

చైనా - పాకిస్తాన్‌ల ఛలే స్నేహం

"పాకిస్తాన్, తనమిత్రరాజ్యాలు తన అభ్యర్థనలను పాటించకపోతే చైనాతో చేతులు కలపగలమని హెచ్చరించింది ఇదే ఖిలే వింత స్నేహం ఏనాడో కొద్ది విసూలాలోనం ఒక గొప్పదేశం యీ పితికి దిగజారడం దురదృష్టకరం

ఈ ఎత్తుగడ లన్నింటి వెనకా ఒక దుష్టశక్తి వుంది అది భారత్‌పట్ల ఇతరులలో ద్వేషాందోళనలు జ్వలింపజేయడం.

భారత్‌పై కల ద్వేషోన్మాదంలో పాకిస్తాన్ పోర్చుగల్ వంటి వచ్చి నెత్తురు తాగే తరగతి కర్కశ సామ్రాజ్యవాదులపొడిలో దూరింది కూడా భారత్ పోర్చుగల్ సంబంధాలు సరిగా లేవన్న ఒక్క కారణంతో వారి పంచ చేరింది

ద్వేషానికి మరొక కారణం

"స్వాతంత్ర్యోద్యమ కాలంలో ముస్లింలీగ్ బ్రిటిష్‌వారితో చేరింది భారతదేశంనుంచి బ్రిటన్‌కు తరిమివేయడానికి వారు కించిత్ సహాయమైనా చెయ్యలేదు. లీగర్ల ధోరణి అలా వుండగా పాకిస్తాన్ ప్రజలు స్వాతంత్ర్యంకోసం ప్రాణాలొడ్డి పోరాడారు చేటికి గఫార్ ఖాన్ వంట ఉక్కు మనుషులు అక్కడ వున్నారు. ఆయనకు తుల్యమైన వారిని ఇక్కడ భారత్‌లో ఎరి చూపడమే కష్టం

చివరకు ముస్లింలీగ్‌కే పాకిస్తాన్‌లో అధికారం చేజిక్కింది వారు భారత స్వాతంత్ర్య సమరయోధుల పక్షపాతందలచారు అది కూడా భారత్‌పై విద్వేషానికి ఒక ప్రాతిపదిక"

జిన్నా కాలంలో సయోం ద్విజాతి సిద్ధాంతానికి తలవొగ్గక వీరోచితంగా ఎదిరించిన కాశ్మీర్ ప్రజలను శ్రీ నెహ్రూ అభినందించారు కాశ్మీర్‌లోని మతి శక్తుల దుష్కార్యాలను ప్రధాని ఖండించారు

రాష్ట్రపతి రాజధాని సందర్శన వాయిదా

హైదరాబాదు, జూలై 19 రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తమ హైదరాబాదు ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తోంది కార్యక్రమ సారం రాష్ట్రపతి జూలై 21 వ రాజధానికి రావలసియుంది.

ఇంతకుముందు ప్రకటించిన కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ఢిల్లీనుంచి ప్రత్యేక రైలులో హైదరాబాగుకువచ్చి తిమ దక్షిణప్రాంతనివాసమయిన రాష్ట్రపతి నిలయంలో ఆగస్టు 5 వ తేదీవరకు గడపవలసివుంది. కాని కొన్ని కారణాలవల్ల ఈ సందర్శన వాయిదాపడింది

తిరిగి బయలుదేరవలసిన తేదీ యింకా నిర్ణయంకాలేదు

మాస్కో, జూలై 18 ఇరాక్‌లో మిక్కిలి శక్తివంతమైన కొత్త రేడియో టాన్స్‌మిటర్ నిర్మాణానికి రష్యా సహాయపడ్డట్టు, ఒక అణుశక్తి రియాక్టర్ నిర్మాణానికి ఇరాక్‌కు తోడ్పడనున్నట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది

అమరజీవి పొట్టి శ్రీరాములు పట్టిపూర్తి ఉత్సవాలు

నవంబరు 1 వ తేదీన భావసమైక్యతా దినంగా జరుపాలని ముఖ్యమంత్రి సంజీవయ్య విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19 అమరజీవి పొట్టి శ్రీరాముల 60 వ జన్మదినోత్సవ సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన శ్రీ డి సంజీవయ్య నేడొక ప్రకటనలో 1961 నవంబర్ 1 వ తేదీనాడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పట్టిపూర్తి ఉత్సవాన్ని జరుపవలసిందని రాష్ట్ర ప్రజలను అర్థిస్తూ చదివిన రాష్ట్రీయ భావ సమైక్యతా సాధనకూ, పర్వ ప్రజాస్వామ్యానికి మైన పంచాయతీ రాజ్య విజయానికీ కృషిచేయవలసిందని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చింది' అని ముఖ్యమంత్రి తమ ప్రకటనలో వివరించారు

ఆయనత్యాగం ఫలించినరోజు కావటం షష్టిపూర్తిసంఘం నవంబర్ 1 వ తేదీన ఉత్సవ కార్యక్రమం జరుపటానికి నిశ్చయించింది అమరజీవి చేసిన జాతీయ రాష్ట్రీయభావ సమైక్యతా సాధనకూ, పర్వ ప్రజాస్వామ్యాయక మైన పంచాయతీ రాజ్య విజయానికీ కృషిచేయవలసిందని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చింది' అని ముఖ్యమంత్రి తమ ప్రకటనలో వివరించారు

'భారతదేశ చరిత్రలో నవంబర్ ఒకటవ తేదీ ఒక ముఖ్యదినం—ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు 1930 వ సంవత్సరంలో నే అఖిల భారత కాంగ్రెసు సంఘం భారతదేశాన్ని భాషాపరంగా పునర్విభజిస్తానని వాగ్దానం చేసింది ప్రజాస్వామ్యము పంచాయతీ రాజ్యమూ జయప్రదంగా కృషిచయిట ఖికిగాను ప్రజలు రాష్ట్రంయొక్క రాజకీయ ఆర్థిక వ్యవహారాలలో శ్రద్ధతీసుకోవాలి ప్రజలకు తెలిసిన భాషలో వ్యవహారాలు నడిచినవాడు మాత్రమే ఇది సాధ్యమౌతుంది భారతదేశంలో అత్యధిక సంఖ్య తక్కువగా ఉంది దేశం ఆర్థికంగా బాగా వెనుకబడి ఉండటంవల్ల దేశంలోని అధిక సంఖ్యాకులు రెండు మూడు భాషలు నేర్చుకోవలసరని మనం ఆశించలేము అందువల్ల గ్రామస్వ జ్య ఆదర్శాలు సక్రమంగా అంతృప్తికరంగా అమలుజరుగవలెనంటే దేశాన్ని భాషా ప్రయుక్తంగా విభజించవలసిన అవసరం ఎర్పడింది.

'భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించవలసిన మన వంతు ఇప్పుడు వచ్చింది అనాదినుండీ వస్తున్న మన భారతీయ సంస్కృతి ఇదే దీనిని సాధించటానికి కావలసింది భౌగోళిక సమైక్యత కాదు- భాష సమైక్యత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగమయ సేవా జీవితాన్ని లక్ష్యశుద్ధితో కడిపారు తమ జీవితాన్ని ఒడ్డి పోరాడుముగు తామ ప్రవచించిన లక్ష్యం వ్యాయమైనదనీ సత్యమైనదనీ విశ్వసించారు'

'నేను ఆంధ్రుణికాబట్టి నేనీ ఉపవాస దీక్షకు పూనుకోవటంలేదు భాషా ప్రయుక్త రాష్ట్రాలు అన్నీ శాంతియుతంగా పురోభివృద్ధి చెందగలవనే ఆశయంతో నేను ఉపవాసదీక్షకు పూనుకుంటున్నాను' అని ఆయన అన్నారు

అంగుల చిరకాల వాంఛితంకూడ తవంబర్ 1 వ తేదీనాడే సిద్ధించింది ఆంధ్రప్రదేశ్ కావాడే ప్రారంభోత్సవం జరిగింది. విశాల హృదయానికీ మతి సహనానికీ పేరుపడినవి కుతుబ్‌షాహీలు అంధ్రలో అత్యధిక భాగాన్ని గోలకొండను రాజధానిగా పరిపాలించారు ఈ నాడు ఆంధ్రులందరూ ఒక చోటికి చేరారు ఒక పెద్దరాష్ట్రంగా ఆంధ్రదేశం సంఘటితమైపోతే హైద్రాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఆవతరించింది

'నవంబరు ఒకటవతేదీని భావసమైక్యతా దినంగాను, అమరజీవిపొట్టి శ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవదినంగానూ పరిగణించటం ఎంతో సముచితంగా ఉంటుంది అమరజీవి పుట్టిన రోజు 16-8-61 వ వస్తుంది అయితే ఆయన త్యాగం ఫలించినరోజు కావటం షష్టిపూర్తిసంఘం నవంబర్ 1 వ తేదీన ఉత్సవ కార్యక్రమం జరుపటానికి నిశ్చయించింది అమరజీవి చేసిన జాతీయ రాష్ట్రీయభావ సమైక్యతా సాధనకూ, పర్వ ప్రజాస్వామ్యాయక మైన పంచాయతీ రాజ్య విజయానికీ కృషిచేయవలసిందని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చింది' అని ముఖ్యమంత్రి తమ ప్రకటనలో వివరించారు

ఉస్మానియా విద్యార్థులు

ఆంధ్రవిశ్వ విద్యాలయంలో సీట్లు కేటాయింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19 1961-62 విద్యా సంవత్సరానికి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లేని ఈ క్రింది ప్రత్యేక కోర్సులలో ఆంధ్రవిశ్వ విద్యాలయంవారు ఈ క్రింది స్థానాలను కేటాయించారని ఉస్మానియా రిజిస్ట్రారు శ్రీ కె ఎన్ ఆచార్య ప్రకటిస్తున్నారు

ఎమ్ ఎస్ సి (జియో ఫిజిక్స్)

జియో ఫిజికల్ ప్రాస్పెక్టింగ -2

ఎమ్ ఎస్ సి (జియో ఫిజిక్స్) మెటీయోరాలజీ, ఓషనోగ్రఫీ-4

ఎమ్ ఎస్ సి (టెక్నాలజీ) అప్లయిడ్ జియాలజీ -3 ఎమ్ టెక్ (మైనర్ టెక్నాలజీ) -2

బి ఫార్మ్, ఎమ్ ఫార్మ్, ఎమ్ బి ఏ (బిజినెస్ అడ్మినిస్ట్రేషన్-కామర్స్) ఎమ్ ఏ (లింగ్విస్టిక్స్)-తెలుగు, ఎమ్ ఏ (లాంగ్వేజ్)- తెలుగు - ఒక్కొక్క కోర్సుకు రెండు స్థానాలు

ఎమ్ ఏ (రూరల్ స్టడీస్ అండ్ కో ఆపరేషన్) 4.

ఉస్మానియా విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలో ఐచ్ఛిక విషయంలో (మెయిన్) ద్వితీయశ్రేణిగాని లేక 50 మార్కులన్న తక్కువగాకుండా తెచ్చుకుని ఉత్తీర్ణులయిన అభ్యర్థులు పై కోర్సులకు దరఖాస్తు పెట్టుకోవచ్చు ప్రవేశమ్ శ్రేణి కాని అంతకంటే అధిక శ్రేణిలో ఉత్తీర్ణులయిన తెలంగాణా ప్రాంతంలోని అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది

దరఖాస్తులు చేరడానికి ఆఖరు తేదీ జూలై 28, 196 అభ్యర్థులు పైన్సు కోర్సులలో చేరదలచిన వారయితే ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజి ఆఫ్ సైన్స అను చిరునామాకు, ఆర్ట్సు, కామర్స్ కోర్సులలో చేరదలచిన వారయితే ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ ఆర్ట్సు అండ్ కామర్సు, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు-7 అను చిరునామాకు దరఖాస్తు ఫారాలను పూరించి పంపవలసియుంటుంది ఆ దరఖాస్తు ఫారాలను 25 పైసలు పెట్టి పంపించమే నేజరు, విశ్వవిద్యాలయ ప్రచురణలు, ముద్రణాలయం, హైదరాబాదు-7 కు వ్రాసి తెప్పించుకోవాలి

మురికివాడల నిర్మూలన

కేంద్రమంత్రి శ్రీ గోపాల రెడ్డిచే అవకాశాల పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19 హైదరాబాద్‌లోని మురికివాడల నిర్మూలనకు 62½ శాతం కేంద్ర సబ్సిడీ పథకాన్ని అనుసరింప చేసే అవకాశాలను పరిశీలించటానికి కేంద్రప్రభుత్వ గృహ, నిర్మాణ పరిపాలనా శాఖలమంత్రి డాక్టర్ కె జవాడ గోపాలరెడ్డి నేడు నగరంలోని ఫీల్ ఖానా, హిమాయత్ నగర్, కాచిగూడ, సంతోష్ నగర్, మున్నగు అనేక జనసంకీర్ణ ప్రదేశాలను సందర్శించారు కేంద్రమంత్రి వెంట గృహ నిర్మాణాల కమిషనర్ శ్రీ ఎస్ పి. చేబే, జి వెంకటస్వామి టి, అంజయ్య. టి పాపిరెడ్డికూడ ఉన్నారు

డాక్టర్ గోపాలరెడ్డి సందర్శించిన ప్రతి ప్రాంతంలోనూ ప్రజలు ప్రభుత్వం ఏపథకాలు రూపొందించినా అందులో ఇండ స్థలాల సేకరణను కూడ చేర్చాలనీ తమలో అనేకులు ఎకరితో చెందిన స్థలాలపై విక్రయిస్తున్నామనీ విన్నవించారు అంతేకాక నేను వసూలు చేస్తున్న అద్దెకు బదులుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని బుణరూపంలో మంజూరుచేసి 20, 25 సంవత్సరాలలో రాబట్టుకోవాలని మురికివాడల ప్రజలు మంత్రిని కోరారు. మురికి వాడలలో నివసించే వారి ఆర్థిక స్థితి గతుల దృష్ట్యా ఈ మొత్తం వెలకు రూపాలయలకు ఏ పరిస్థితిలోనూ మించకూడదనీ కొన్ని సంవత్సరాల తరువాత ఇండ్లు స్వంతమౌతాయని అంటే మురికివాడల ప్రజలు ఇతోధికంగా కృషిచేసి వెనుకముందు లాలోచింపక మొత్తాలను తిరిగి వెలవెలా జమకట్టగలరనీ మంత్రికి విన్నవించారు.

మురికి వాడలలోని పరిస్థితుల అభివృద్ధి చేయటానికి అన్ని ప్రయత్నాలు ఫలప్రదమైనంత మేరకూ జరుగుతాయని శ్రీ గోపాలరెడ్డి హామీ ఇచ్చారు ఈ ప్రయత్నాన్ని జయప్రదం చేయటానికి ప్రజల సహకారం అత్యవసరమని, ప్రభుత్వం ఈ పథకాలను మంజూరుచేసి నప్పుడు ఈ ప్రాంతాలలో ప్రజలు ఈ పథకాలు జయప్రదం కావటానికి స్వంతంగా పూనుకోవాలనిడా" రెడ్డి అన్నారు పేదకం మంజూరు అయితే అమలు జరిపే కార్యక్రమాన్ని మున్సిపాలిటీకి ఒప్పచెప్తారు

తలసరి ఆదాయం పెంచే లఘుపరిశ్రమల అభివృద్ధి

సత్వరం జరగాలని సనత్‌నగర్ పారిశ్రామికవాడలో కేంద్రమంత్రి కె.సి.రెడ్డి ఉద్బోధ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19 దేశంలో వివిధస్థాయిలలో లఘుపరిశ్రమలు శీఘ్రంగా అభివృద్ధి చెందవలసిన అవసరాన్ని కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖమంత్రి శ్రీ కె సి రెడ్డి వేడిక్కడ వివరించారు

లఘుపరిశ్రమల అభివృద్ధివలన తలసరి ఆదాయం పెరగటానికి దోహదం జరుగుతుందని అభి ప్రాయ పడుతూ మంత్రి అదే సమయంలో భారీ పరిశ్రమలప్రాధాన్యతను తగ్గించటానికి వీలు లేదని స్పష్టపరచారు.

సనత్ నగర్ పారిశ్రామిక వాడలో లఘుపరిశ్రమల సంఘసభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ కె సి రెడ్డి ఎంజాబ్‌లో లఘుపరిశ్రమలవలన తలసరి ఆదాయం వృద్ధియైనట్లు అనుభవరీత్యా తెలియవచ్చిందని అన్నారు

దేశవ్యాప్తంగా తక్కువ పెట్టుబడితో, ప్రభుత్వ సహాయంతో నిర్వహింపజాలే లఘుపరిశ్రమలను పెంపొందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ రెడ్డి అన్నారు.

తృతీయప్రణాళికా కాలంలో 800 లఘుపారిశ్రామిక వాడలను స్థాపించాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిందనీ, వీటిలో 60 పారిశ్రామిక వాడలను ఇదివరకే స్థాపించారనీ, మిగిలినవి అద్యతన ధనిష్ఠత్తులో స్థాపిస్తారనీ మంత్రి వెల్లడించారు.

ఇనుము ఉక్కు కోటాలు తగినంతగా కేటాయించటం లేదని సంఘంచేసిన ఫిర్యాదు విషయం ప్రస్తావించిన ఉక్కు దినుసులు తగ్గటం దృష్ట్యా రాష్ట్రాలకు తగినంత, కోటా కేటాయించటంలో కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.

ఉక్కు ఉత్పత్తిని అధికంచేయటం ద్వారా దేశంలో ఉక్కుపరిస్థితి అభివృద్ధి అవుతుందనీ, భారతదేశం విదేశాలకు ఉక్కు ఎగుమతిచేసే సమయం కూడ ఆసన్నమవుతుందనీ మంత్రి అన్నారు.

ఎనుగ రి దినుసులతో కంట్రోలర్ కార్యాలయాన్ని కానీ, బ్రాంచి కార్యాలయాన్ని కానీ ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించటానికి సౌకర్యం కాదని మంత్రి అన్నారు పారిశ్రామిక వాణిజ్యశాఖలకు సంబంధించిన కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను హైదరాబాద్‌లో స్థాపించాలని సంఘంచేసిన అభ్యర్థన విషయం ప్రస్తావించి వాటి అవసరాన్ని అయాశాఖలకు సంబంధించిన మంత్రులకు నివేదించనని సలహా ఇచ్చారు

జపాన్‌లోని లఘుపరిశ్రమలు పని చేస్తున్న తీరును పరిశీలించటానికి ఒక ప్రతినిధి బృందాన్ని పంపేవిషయంలో సం

దగ్గుతో సతమతమవుతున్నపుడు

మీరు నిశ్చింతగా ఆధారపడదగినది

బి. ఐ. కాఫ్ సిరప్

- తక్షణమే పనిచేస్తుంది
- ఉద్రేకమును చల్లపరుస్తుంది
- శ్వాసనాళాల్లో గట్టిపడ్డ కఫమును నడలిస్తుంది
- ఈజీగా సులువుగా తీసికొనేటట్టు చేస్తుంది
- దగ్గు నేర్పరుచు కారణాలను తీసేస్తుంది

COUGH SYRUP

బైంగార్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్
కలకత్తా 13

కృష్ణ ఉపనదుల పొంగువల్ల మైసూరులో విషమ పరిస్థితి

చిక్ మంగుళూరుజిల్లాకు విశేష నష్టం

బెంగుళూర్, జూలై 18 ఒకవైపు మైసూర్, కూర్గ్, దక్షిణకెనరా జిల్లాలలో మామూలు పరిస్థితులు నెలకొంటూ ఉండగా అవతల కోయ్, వరద, తుంగభద్రా నదీతీరదులు మళ్ళీ వరదలతో నుంచెత్తుతున్నట్లు యిక్కడికి అందిన తాజావార్తలనుబట్టి తెలియవచ్చింది

రాత్రి ఎనిమిదిగంటలప్పుడు, కృష్ణరాజ సాగర్ డామువద్ద నీటిమట్టం 124 60 అడుగులు ఉంది 95800 క్యూసెక్కుల నీరు లోపలికి చేరుతూ ఉండగా 110 వేల క్యూసెక్కుల నీరు బయటికి ప్రవహిస్తున్నది

తగ్గుతున్నట్లు కనిపించిన వరదానది వరదలు, ధార్వార్ జిల్లాలో కర్కీవద్ద ప్రమాదమట్టంపైన రెండడుగులు ప్రవహిస్తున్నాయి.

హావేరీ తాలూకాలో కర్కీ మరో అయిగ్రామాలకు చుట్టు మట్టినందువల్ల ఆ గ్రామాలు ప్రమాదస్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది. వరదానది వరదలు షిగ్గాం తాలూకాలోని హుల్సూర్ చుటుముట్టగా అక్కడి గ్రామీణులు ఇళ్ళకప్పులమీద తలదాచుకుంటున్నారు

ఇక తుంగానది షిమోగా, తీర్థహల్లిలలో క్రమంగా పొంగుతున్నది షిమోగాలో విపరీతమైన వర్షంకురింది

హాస్పక్, హుండ్యా, షిమోగా, ధార్వార్, ఉత్తరకెనరా జిల్లాల పరిస్థితి కొంత వరకు ఆందోళనకరంగా ఉంటున్నట్లు అధికారవార్తలు పేర్కొన్నాయి

చిక్ మంగుళూర్ జిల్లాకు విపరీత నష్టం

నిన్న సాయంత్రం బెంగుళూర్ లో జారీ చేయబడిన పత్రికా ప్రకటనను బట్టి, విపరీత నష్టానికి గురిఅయిన చిక్ మంగుళూర్ జిల్లాలో రాకపోకలనుయథాస్థితికి తీసుకొనివెళ్ళటానికి కనీసం 25 లక్షల రూపాయలు కావలసి ఉంటుందని తెలిసింది చిక్ మంగుళూర్ నుంచి కలాపాకు, బలేహూన్నూర్ వంచి జనారీకిపాయే రహదారుల పొడుగునా అండలు విరిగిపడటంవల్ల కాఫీ తోటలు, పరిపాలనా కార్యాలయాలు విపరీత నష్టానికి గురి అయినాయి బనాకర్, మూడిగెరెలవద్ద గల రెండు వంతెనలు కొట్టుకొనిపోయాయి

కుంభవృష్టి ఫలితంగా హుబ్లీకి పశ్చిమ దిక్కుల దూరంలో ఉన్న హావేరివద్ద, పూనా, బెంగుళూర్ రహదారి 200 అడుగుల వెడల్పున కోసుకొనిపోవటంతో గత రెండు రోజులుగా యీ రహదారిమీద రాకపోకలు నిలిచిపోయాయి

ఈ గండి పూడ్చటానికి మరో వారం రోజులు పట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు

కృష్ణానది నీటి మట్టం తగ్గుదల

విజయవాడ, జూలై 19 కృష్ణానది నీటిమట్టము నేడు 18 రు నుండి 16 రు అడుగులకు తగ్గింది

నది నీటిమట్టము 14 అడుగులస్థాయికి తగ్గేందుకు యింకా రెండు రోజులు పడుతుందని, అప్పుడు ఇళ్లు వదలివెళ్ళిన వరద ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లకు తిరిగిరావడం సాధ్యపడుతుందని పీడబ్ల్యు డి అధికారులు తెల్పారు

విజయవాడ - హైదరాబాద్ రోడ్డు యిప్పటికీ చాలా చోట్ల జలమయంగా వుంది నేడు నాగ్లివద్దనిలవడం మూడు బస్సులు తిరగడంలేదు ఇబ్రహీంపట్నం, మూలపాడుల మధ్య 5 మైళ్ల పొడవు రోడు పూర్తిగా మునిగిపోయింది ఈ నీళ్లు పూర్తిగా తగ్గిపోతేనే హైదరాబాద్ - విజయవాడల మధ్య బస్సులు నేరుగా నడుపవని ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ అధికారి తెల్పారు

సింగపూర్ ప్రధానిపట్ల పార్టీ సంపూర్ణ విశ్వాసం

సింగపూరు, జూలై 18 అధికారంలోవున్న, వామపక్షం పీపుల్స్ యాక్షన్ పార్టీ, ప్రధానమంత్రి శ్రీ లీ-కాన్-యూ పట్ల నేడు పూర్తి విశ్వాసం వెల్లడించింది.

గుంటూరుజిల్లాలో పళ్ళంరాజు పర్యటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19 ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున పళ్ళంరాజు జూలై 21 వ తేదీన గుంటూరు వచ్చి 22 వ తేదీన గుంటూరు జిల్లాలో పర్యటిస్తారు. 23 వ తేదీన విజయవాడవచ్చి 24 వ తేదీకల్లా రాజధానికి వస్తారు

బహిరంగ ప్రకటన

Re: "గుళ్లో పెళ్ళి"

సిటి సివిల్ కోర్టు, మద్రాసువారు O.S. నెం 1942 ఆఫ్ 1961 దావా, I.A. నెం 179 ఆఫ్ 1961 పిటిషన్ పై 19-7-61 తేదీన, డి జి ప్రసాదరావు, చేతనా ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, మరియు పరమేశ్వరీ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలూ, వారి యాజమాన్యం, ఉద్యోగులు లేక వారికి చెందినట్లు తెలుపుకొనే మరి వ్యక్తి గాని, వ్యక్తులు గాని తెలుగు చిత్రము "గుళ్లో పెళ్ళి" విడుదల చేయరాదని తాత్కాలిక ఇన్‌జంక్షన్ ఉత్తర్వులు జారీ చేసివున్నారు. ఎన్ వెంకటేశ్వరరావు, నాది

మద్రాసు—19-7-61







...డితెర పేజీ రెండవముద్రణ-వెల: 75 న పై. పోస్టేజి అదనం విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras 1. Editor: S. Sambhu Prasad, Phone: Madras. 2544 21747 & Hyderabad 5 703